



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 287 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 5 జూలై 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## పది తర్వాత చదువు ఆపొద్దు... ప్రతి విద్యార్థి కాలేజీలో చేరాలి

- చదువు మానేసి ఎవరూ ఇంట్లో ఉండకూడదని మంత్రి లోకేశ్ ఆదేశం
- ప్రతి విద్యార్థి ఎక్కడ చేరారో ట్రాక్ చేయాలని అధికారులకు సూచన
- ఆగస్టు 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ప్రారంభం
- యూడైస్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం



## రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు

- రూ.10 లక్షల లోపు విలువైన భూమికి వారసత్వ పత్రం కేవలం రూ.100కే జారీ
- వారసత్వ సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ ఆఫీసుకు వెళ్లకుండా సచివాలయాల్లోనే అందజేత
- ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పాసు పుస్తకాల పంపిణీ



## భారత్‌లోని అందరి మత స్వేచ్ఛను గౌరవిస్తాం

- దలైలామా వారసుడి ఎంపిక: చైనాకు భారత్ కౌంటర్
- దలైలామా వారసుడి అంశంలో చైనాకు భారత్ గట్టి సమాధానం
- అవి మతపరమైన విషయాలు, తాము జోక్యం చేసుకోబోమని స్పష్టీకరణ
- కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలతో భారత్‌ను హెచ్చరించిన చైనా
- స్పందించిన భారత విదేశాంగ శాఖ
- వారసుడిని గుర్తించే అధికారం తమ ట్రస్టుకే ఉందని చెప్పిన దలైలామా





## సూపర్ సిక్స్‌తో ప్రతి ఇంట్లో సంతోషాలు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారు
- ఏడాదిలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి వైకాపా నాయకులకు కళ్లకు కనిపించడంలేదా.?
- గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు భ్రష్టుబట్టించారు
- 1.08 కోట్ల రూపాయలుతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రివర్యులు

# పేదరికంపై యుద్ధం చేయాలి... చరిత్ర సృష్టించాలి



- సరైన సమయంలో సాయం... నిరంతర మార్గనిర్దేశనం
- ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడానికి పీ4 అద్భుతమైన వేదిక
- బంగారు కుటుంబాలకు సంక్షేమంలో కోత ఉండదు
- పీ4 అమల్లో బాపట్ల జిల్లా టాప్
- పీ4 అమలుకు వివిధ స్థాయిల్లో రెండు కమిటీలు, రెండు ఛాప్టర్లు ఏర్పాటు
- పీ4 లోగోను ఖరారు చేసిన ముఖ్యమంత్రి
- సీఎం నేతృత్వంలో స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు

**అమరావతి**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న పీ4 విధానంపై కీలక అడుగులు పడ్డాయి. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగింది. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ జనరల్ బాడీ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ-4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో ఎగ్జిక్యూటీవ్ కమిటీ, అడ్వైజరీ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే జిల్లా, నియోజకవర్గం స్థాయిలో పీ4 ఛాప్టర్లు ఏర్పాటుకు జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆయా - మిగతా2లో



## గ్రాడ్యుయేషన్ ముగింపు కాదు.. కలల సాకారానికి ఆరంభం

### గవర్నర్ అబ్దుల్ నజీర్

**కాకినాడ:**

విద్య అంటే డిగ్రీలు, బట్టీ చదువులు, 100కి 100 మార్కులు కాదని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. జేఎన్టీయూ కాకినాడ 11వ స్నాతకోత్సవానికి గవర్నర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికాలోని బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్రమణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వర్సిటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 40 మంది విద్యార్థులకు ఎండోమెంట్ అవార్డు, గోల్డ్ మెడల్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. "గ్రాడ్యుయేషన్ జీవితంలో ఒక మంచి చాప్టర్. ఇది ముగింపు కాదు. మీ కలల సాకారం చేసుకోవడానికి ఆరంభం. యూనివర్సిటీలు టెక్నాలజీపై ఫోకస్ పెట్టాలి. అమరావతి కేంద్రంగా క్వాంటం వ్యాలీ రాబోతోంది. అమరావతి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి"అని గవర్నర్ పిలుపునిచ్చారు.



## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

- అల్లూరి జయంతి వేడుకల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- హనుమంతుడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని వెల్లడి
- పాకిస్థాన్‌కు, ప్రపంచానికి మన బలమేంటో తెలిసిందన్న కేంద్ర మంత్రి
- అల్లూరి పుట్టిన గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి

## ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

- ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని జగన్ ఆరోపణ
- గుంటూరు జిల్లా దళిత సర్పంచ్‌పై దాడిని ప్రస్తావించిన జగన్
- వైసీపీ శ్రేణులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య
- సీఎం చంద్రబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదంటూ విమర్శ



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. "ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తున్నారు. అదీ వీలుకాకపోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వరరావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది. నాగమల్లేశ్వరరావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారింది. పలుమార్లు బెదిరించినా, - మిగతా2లో

# వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం

- పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్
- వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదు
- తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వం
- వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదు
- గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం
- మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దాం





## రూటు మార్చిన డ్రాగన్.. మూడో బిడ్డను కంటే రూ.12 లక్షలు!

- జనాభా సంక్షోభంతో చైనా ప్రభుత్వం తీవ్ర చర్యలు
- పిల్లల్ని కనే దంపతులకు లక్షల్లో నగదు ప్రోత్సాహకాలు
- కొన్ని నగరాల్లో మూడో బిడ్డకు రూ.12 లక్షల వరకు సాయం
- నగదుతో పాటు గృహ సబ్సిడీ, ఉచిత వైద్యం, ఇతర ప్రయోజనాలు
- దశాబ్దాలుగా జననాల రేటు భారీగా పడిపోవడమే కారణం
- భవిష్యత్తులో జనాభా మరింత క్షీణిస్తుందని ఐరాస అంచనా

# రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు

అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారాన్ని కలెక్టర్లకు ఇచ్చే ప్రతిపాదన పరిశీలన రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని, పేద ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ శాఖ సమీక్ష అనంతరం అనగాని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలపై ఆర్థిక భారం తగ్గించే పలు సంస్కరణలను ప్రకటించారు. ఇకపై కేవలం రూ.100 నామమాత్రపు రుసుముతో వారసత్వ ధృవీకరణ పత్రం జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

### పేదలకు భారీ ఊరట

గ్రామాల్లో తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు వారసత్వ బదలాయింపులు సరిగ్గా జరగకపోవడమే ప్రధాన కారణమని మంత్రి అనగాని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రూ.10 లక్షల లోపు మార్కెట్ విలువ ఉన్న భూములకు వారసత్వ ధృవీకరణ పత్రం (%ాబఎఎవంంఅశీఅ జవతీఅటఱఎఛ్‌వ%) కేవలం రూ.100కే అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రూ.10 లక్షలు దాటిన ఆస్తులకు ఈ రుసుము రూ.1000గా ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ కోసం ప్రజలు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామ సచివాలయాల స్థాయిలోనే పూర్తి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఇది పేదలకు ప్రభుత్వం ఇస్తున్న గొప్ప వరమని అభివర్ణించారు.

### ఆగస్టు 15న కొత్త పాసు పుస్తకాలు

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆగస్టు 15వ తేదీన పండుగ వాతావరణంలో క్యూఆర్ కోడ్, మ్యాప్‌తో కూడిన నాణ్యమైన పట్టాదారు పాసు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు, లొకేషన్, విస్తీర్ణం వంటివి వెంటనే తెలుసుకోవచ్చని వివరించారు. ఆధార్ నెంబర్ ఎంటర్ చేస్తే ఒక వ్యక్తికి రాష్ట్రంలో ఎక్కడెక్కడ భూములున్నాయో తెలిసేలా టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నామన్నారు. పాసు పుస్తకం లేని కారణంగా బ్యాంకు రుణాలు ఆగవని, ఆన్‌లైన్‌లో వివరాలు చూసి బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయని, దీనిపై అపోహలు వద్దని ఆయన స్పష్టం చేశారు.

### పేదలు, జర్నలిస్టులకు ఇళ్లపై ప్రత్యేక దృష్టి

'హౌసింగ్ ఫర్ ఆల్' ప్రభుత్వ లక్ష్యమని, రెండేళ్లలో ప్రతి పేదవాడికి ఇంటి స్థలం, మూడేళ్లలో ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అనగాని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పేదలతో పాటు జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు తనతో పాటు గృహనిర్మాణ, పురపాలక శాఖ మంత్రులతో ఒక కమిటీని ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారని వెల్లడించారు. న్యాయపరమైన చిక్కులను అధిగమించి త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం కనుగొంటామని హామీ ఇచ్చారు.

### రీసర్వే, టెక్నాలజీ వినియోగం

గత ప్రభుత్వ హయాంలో రీసర్వే పేరుతో జరిగిన అశాస్త్రీయ విధానాలకు స్వస్తి పలికి, పారదర్శకమైన రీతిలో రీసర్వే చేపడుతున్నామని మంత్రి తెలిపారు. బ్లాక్ సిస్టమ్ విధానంలో, డ్రోన్లు, జియో-కోఆర్డినేట్స్ వంటి ఆధునిక టెక్నాలజీని వాడుతూ భూ యజమాని సమక్షంలోనే సర్వే చేస్తున్నట్లు వివరించారు. డిసెంబర్ 2027 నాటికి రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, అటవీ, జలవనరుల భూములను వేర్వేరు రంగులతో మ్యాపింగ్ చేస్తున్నామని, ఇది దేశంలోనే ఆదర్శవంతమైన విధానమని అన్నారు.

### అవినీతిపై ఉక్కుపాదం, పరిపాలనలో మార్పులు

రెవెన్యూ శాఖలో అవినీతిని ఏమాత్రం సహించబోమని, అక్రమాలకు పాల్పడిన అధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని మంత్రి హెచ్చరించారు. అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దు కోసం ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ రద్దు చేసేలా అధికారం ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. ఇకపై మంత్రుల పర్యటనల సమయంలో ప్రోటోకాల్ విధులకు సంబంధిత శాఖల అధికారులే హాజరవుతారని, తహసీల్దార్, ఆర్డీవోలు తమ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేస్తున్నామని తెలిపారు. నాలా కన్వర్షన్ ఫీజును 4 శాతం ఫ్లాట్‌గా నిర్ణయించే ప్రతిపాదన తదుపరి క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశం ఉందని, అలాగే ఫ్రీహోల్డ్ భూముల సమస్యలపై మంత్రుల బృందం అధ్యయనం చేసి అక్టోబర్ 2 నాటికి నివేదిక ఇస్తుందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ వివరించారు.

# పేదరికంపై యుద్ధం చేయాలి... చరిత్ర సృష్టించాలి

-మొదటిపేజీ తరువాయి

కమిటీల్లో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సహా ఇన్ఛార్జ్ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. పీ4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన లోగోను ముఖ్యమంత్రి ఖరారు చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

### పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

"పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా పీ4 విధానం అమలు చేస్తున్నాం. గతంలో జన్మభూమి అని పిలుపు ఇస్తే మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు పీ4 అంటున్నాం.. మంచి స్పందన వస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలి. ఇక పీ4 బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చే మార్గదర్శులు పాత్రపై మరింత క్లారిటీకి రావాలి. బంగారు కుటుంబాలు అన్ని అంశాల్లో సాధికారత సాధించేలా.. వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా మార్గదర్శులు గైడ్ చేస్తూ ఉండాలి. అవసరమైన సమయంలో సాయంతోపాటు.. నిరంతర మార్గనిర్దేశనం చేసేలా మార్గదర్శులు ఉండాలి. కొందరు మార్గదర్శులు.. ఒక్కసారి ఆర్థిక సాయం చేస్తే సరిపోతుందేమోనని భావిస్తున్నారు. ఇలాంటి వారి సాయాన్ని పీ4 వేదికగా పేదలకు అందించేందుకు ప్రభుత్వం సిద్దమే. కానీ దత్తత తీసుకున్న పేద కుటుంబాలకు నిరంతరం గైడెన్స్ ఇచ్చే మార్గదర్శులను గుర్తించండి. వివిధ నియోజకవర్గాల పరిధిలో ఉండే ఎన్ఆర్ఐలు.. వివిధ పరిశ్రమలు.. ధనవంతులు ఎవరో గమనించాలి. వివిధ రూపాల్లో పేదలకు సేవలు అందించే వారిని గుర్తించండి. ఇలాంటి వారిని పీ4 వేదిక మీదకు తీసుకురావాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు.

### సంకల్పం తీసుకుందాం... పేదరికం లేని సమాజం స్థాపిద్దాం..

"పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పని చేయాలి. పీ4 విధానం ద్వారా రాష్ట్రంలో 2029 నాటికి పేదరికాన్ని రూపుమాపాలి. ఇలా చేయాలంటే మామూలు విషయం కాదు. పేదరికంపై యుద్ధం చేయాలి.. అప్పుడే చరిత్ర సృష్టించగలం. దీనికి సంకల్పం తీసుకోవాలి. సంకల్పం తీసుకుంటే ఎంతటి అసాధ్యాన్నైనా సుసాధ్యం చేయవచ్చు. మారుతున్న పరిణామాలను గమనించాలి. ఒకప్పుడు పీపీపీ మోడల్ అన్నాం. ఇప్పుడు వీజీఎఫ్ అనే కొత్త విధానం వచ్చింది. వీటిని అందిపుచ్చుకుంటే రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. అదే విధంగా గతంలో జన్మభూమి ద్వారా సమాజానికి సేవ చేయాలనే విధానాన్ని అందిపుచ్చుకున్నాం. గ్రామాల్లో, పట్టణాల్లో పెద్ద ఎత్తున ఆస్తులను సృష్టించుకున్నాం. ఇప్పుడు పీ4 విధానం ద్వారా పేదలకు సాయం చేస్తూ.. ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన టాప్ 10 శాతం మంది.. అట్టడుగున పేదరికంలో ఉన్న 20 శాతం మందితో అనుసంధానం చేసే విధానమిది. సమాజంలోని వనరులను ఉపయోగించి పైకి ఎదిగిన వారు.. ఇప్పుడు గివ్ బ్యాక్ పాలసీపై ఫోకస్ పెడుతున్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్, వేదాంత, జీఎమ్మార్ వంటి సంస్థలే దీనికి ఉదాహరణ." అని చంద్రబాబు వివరించారు.

### సంక్షేమానికి అదనంగా పీ4

"బంగారు కుటుంబాలుగా ఎంపికైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ఎలాంటి కోత ఉండదు. ఈ విషయాన్ని గతంలోనే చెప్పాను. ఇప్పుడూ మళ్లీ చెబుతున్నాను. సంక్షేమ పథకాలకు.. పీ4కు లింకు ఉండదని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పండి. సంక్షేమాన్ని కొనసాగిస్తూనే.. బంగారు కుటుంబాలకు ఆర్థిక చేయూత అందుతుంది. సంక్షేమం అందిస్తే పేదరికం పోదు. ఇలా అయితే.. 75 ఏళ్లుగా ఎంతో ఖర్చు పెడుతున్నాం.. కానీ పేదరికం తొలగిపోవడం లేదు.. పేదల ఆర్థిక ఎదుగుదలకు సరైన సమయంలో సరైన గైడెన్స్ అవసరం.. చాలా మంది చిన్న కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లే.. వారి వారి రంగాల్లో రాణించారు. పేదలకు ఓ గైడింగ్ ఫోర్స్ ఉండేందుకే పీ4 విధానాన్ని అమలు చేస్తున్నాం. బంగారు కుటుంబాల్లోని యువత, విద్యార్థుల కెరీర్ ను సెటిల్ చేసేలా మార్గదర్శులు చూడాలి. ఎన్నో ఆలోచనలు ఉన్నా.. పేదరికం కారణంగా చాలా మంది ఏం చేయలేకపోతున్నారు. బంగారు కుటుంబాల్లోని వ్యక్తుల ఆశలు.. ఆశయాలకు ఆలంబనగా మార్గదర్శులు నిలవాలి. ప్రభుత్వం ఇచ్చే దానికి అదనంగా మార్గదర్శకులు సహకరించాలి. ప్రజలే ఆస్తిగా పరిగణించాలి. మార్గదర్శుల ఎంపిక కోసం.. పేదలకు సాయం చేయాలని కోరుతూ నేను చాలా మందితో మాట్లాడాను. చాలా మంది మోటివేట్ అవుతున్నారు. పేదలకు సాయం చేసేందుకు చాలా మంది ముందుకు వస్తున్నారు." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### ప్రజల్లోకి వెళ్లడానికి... మంచి పేరు తెచ్చుకోవడానికి వేదిక పీ4

"మంచి పేరు తెచ్చుకుంటే కిక్ వస్తుంది. మంచి పేరు కోసం పేదలకు సేవ చేసే వారు ఉన్నారు.. ఆర్థికంగా సాయం చేసే వారున్నారు. వీళ్లని గుర్తించాలి. అలాగే ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడానికి ప్రజా ప్రతినిధులకూ పీ4 అద్భుతమైన వేదిక. ప్రతి నియోజకవర్గంలోనూ 6-10 వేల పేద కుటుంబాలు బంగారు కుటుంబాలుగా ఎంపిక కానున్నాయి. ఎమ్మెల్యేలకు ఇంతకు మించిన పెద్ద అవకాశం ఉండదు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. నమ్ముకున్న నియోజకవర్గానికి న్యాయం చేయడానికి ఈ స్కీంను వినియోగించుకోవచ్చు. పీ4 అమలు విషయంలో అందరి మధ్య పోటీ రావాలి. ఎమ్మెల్యేల మధ్య పోటీ.. అధికారుల మధ్య పోటీ ఉంటుంది. స్థానికంగా ఏయే నియోజకవర్గాల్లో పరిశ్రమలు ఉంటే.. వారు ఆయా నియోజకవర్గాల్లోని బంగారు కుటుంబాలను అడాప్ట్ చేసుకునే విధానాన్ని అమలు చేస్తాం. ఇక పరిశ్రమలు లేని నియోజకవర్గాలు.. ధనవంతులు పెద్దగా ఉండని ఏజెన్సీ ఏరియాల్లోని బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను అటాచ్ చేసే అంశంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోంది. సమాజం కోసం అందర్నీ భాగస్వాములను చేయాలి. ఇక అధికారులు కూడా బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలి. రియల్ టైమ్ నుంచి డేటాను తీసుకోవాలి. దీని కోసం ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఉంటుంది." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### పీ4 లోగోకు ఆమోదం

పీ4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన ఆరు రకాల లోగోలను అధికారులు సీఎం ముందు ఉంచారు. అందరి అభిప్రాయం తీసుకున్న అనంతరం పీ4 లోగోను సీఎం ఆమోదించారు. పీ4 లోగో కూడా ఫైనల్ చేశాం కాబట్టి.. దీన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లేలా ప్రణాళికలు సిద్దం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పీ4 విధానం పైనా.. దీని వల్ల కలిగే లాభాల పైనా.. పీ4 ద్వారా లబ్ది పొందిన వారి కేస్ స్టడీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## సూపర్ సిక్స్‌తో ప్రతి ఇంట్లో సంతోషాలు

సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలోని ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలంలోని మర్లపాడు, కవిటి అగ్రహారం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు , వివరిస్తూ..కరపత్రాలు పంపిణీ చేశారు. రూ. 1.08 కోట్ల రూపాయలుతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. నియోజకవర్గంలో రూ.600 కోట్లతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు.

### సమర్థ వంతమైన నాయకుడు మన రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం అమలు చేశామని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లను సంవత్సరానికి రూ.34 వేల కోట్లు అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది లబ్ధిదారులకు పథకం అందచేశామన్నారు. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి వాటి పరీక్షలు పూర్తిచేశామని, మరి కొద్ది రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని, రూ.4 వేలు వృద్దాప్య , వితంతు పింఛన్లు అందిస్తున్నామని, రూ. 6 వేలు దివ్యాంగ పంఛన్లు, రూ.10 వేలు డయాలసిస్ రోగులకు అందిస్తున్నామని, మంచానికే పరిమితమైన వారికి రూ. 15 కూటమి ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ నెలలోనే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు ఇస్తుందని. అదే రోజున రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఖాతాల్లో జమ చేయడం జరుగతుందని అన్నారు.

### వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారు

గత వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు చిన్నా భిన్నం చేశారని తీవ్రస్థాయిలో మండిపడ్డ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. కనీసం గ్రామాల్లో తట్టెడు మట్టి తీసి అభివృద్ధి చేయని వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం

**ప్రకాశం:** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులను నిర్లక్ష్యంగా వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజం చేశారని ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ.1,290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని హెచ్చరించారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజ జీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు పవన్ కల్యాణ్.

### ప్రకాశం జిల్లా నిర్లక్ష్యానికి గురైంది..

'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాలో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చాం. రౌడీలకు, గుండాలకు భయపడితే రాజకీయాలు చేయలేం. 2029లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. మీ అంతు చూస్తామని అంటున్నారు... అసలు మీరు అధికారంలోకి రావాలి కదా?. మీరు ఎలా వస్తారో మేమూ చూస్తాం. వ్యక్తిగతంగా నాకు వైసీపీ నేతలపై కక్ష లేదు. సగటు మధ్యతరగతి మనిషిని భయభ్రాంతులకు గురి చేస్తే దాన్ని ఎదుర్కొని ఇక్కడ దాకా వచ్చాం. మీకు 151 సీట్లు వచ్చి నేను రెండు చోట్ల ఓడిపోయినా మిమ్మల్ని ఎదుర్కొన్నా. నేను సినిమా నుంచి వచ్చిన వాడినే.. కానీ సినిమా డైలాగులు చెప్పను.

## పది తర్వాత చదువు ఆపొద్దు... ప్రతి విద్యార్థి కాలేజీలో చేరాలి

పదో తరగతి పూర్తి చేసిన తర్వాత ఏ ఒక్క విద్యార్థి కూడా చదువు మానేయకుండా, ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఇంటర్మీడియట్ విద్యపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఎక్కడ, ఏ కోర్సులో ప్రవేశం పొందారో కచ్చితంగా ట్రాక్ చేయాలి. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖతో సమన్వయం చేసుకుని పక్కాగా వివరాలు నమోదు చేయాలి" అని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో 5,00,965 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని అధికారులు మంత్రికి వివరించారు. యూడైస్ నమోదు ప్రక్రియను మరింత సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యతను నిర్మూలించే లక్ష్యంతో ఆగస్టు 7వ తేదీ నుంచి 'అక్షర ఆంధ్ర' (ప్రాజెక్ట్ అఆ) కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అధికారులు ఈ సమావేశంలో తెలిపారు. అదేవిధంగా, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ఇబ్బందులు లేకుండా, వారికి భాషా సబ్జెక్టుల మార్కులను మిగిలిన సబ్జెక్టుల మార్కుల సగటుగా పరిగణించాలని మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, సమగ్రశిక్ష ఎస్పీడీ బి. శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భారత్‌లోని అందరి మత స్వేచ్ఛను గౌరవిస్తాం

టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో అనవసర వ్యాఖ్యలు చేస్తున్న చైనాకు భారత ప్రభుత్వం గట్టిగా బదులిచ్చింది. అది పూర్తిగా మతపరమైన విషయమని, అందులో జోక్యం చేసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఇది తమ దీర్ఘకాలిక విధానమని, దానికే కట్టుబడి ఉంటామని తేల్చి చెప్పింది. ఈ అంశంపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మాట్లాడుతూ, "దలైలామా వారసత్వంపై వస్తున్న నివేదికలను మేం గమనించాం. ఇలాంటి మత విశ్వాసాలు, ఆచారాలకు సంబంధించిన విషయాల్లో భారత్ ఎప్పుడూ జోక్యం చేసుకోదు. దేశంలోని ప్రతి ఒక్కరి మత స్వేచ్ఛను ప్రభుత్వం గౌరవిస్తుంది. భవిష్యత్తులోనూ ఇదే విధానాన్ని కొనసాగిస్తుంది" అని స్పష్టం చేశారు. ఇటీవల కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు దలైలామా వారసుడి ఎంపికపై కొన్ని వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పందించిన చైనా, టిబెట్ విషయాల్లో భారత్ తలదూర్చవద్దని పరోక్షంగా హెచ్చరించింది. ఈ జోక్యం ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించింది. చైనా చేసిన ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే భారత ప్రభుత్వం తన అధికారిక వైఖరిని మరోసారి వెల్లడించింది. మరోవైపు, తన వారసుడి ఎంపికపై ప్రస్తుత దలైలామా ఇప్పటికే స్పష్టత ఇచ్చారు. తన తర్వాత కూడా ఈ వారసత్వం కొనసాగుతుందని, తదుపరి గురువును గుర్తించే అధికారం కేవలం 'గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు'కు మాత్రమే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో మరెవరికీ జోక్యం చేసుకునే హక్కు లేదని ఆయన ఇటీవలే చెప్పారు.

## రూటు మార్చిన డ్రాగన్.. మూడో బిడ్డను కంటే రూ.12 లక్షలు!

తీవ్రమవుతున్న జనాభా సంక్షోభాన్ని అధిగమించేందుకు చైనా ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో భారీ నగదు ప్రోత్సాహకాలను ప్రకటిస్తోంది. పిల్లల్ని కనే జంటలకు లక్షల్లో నగదు బహుమతులు అందిస్తూ ఆకర్షిస్తోంది. దేశవ్యాప్తంగా ఈ తరహా పథకాలను అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చైనాలోని పలు నగరాల్లో స్థానిక ప్రభుత్వాలు ఈ పథకాలను అమలు చేస్తున్నాయి. ఇన్నర్ మంగోలియాలోని హొహెహాట్ నగరంలో మూడో బిడ్డకు జన్మనిస్తే ఏకంగా లక్ష యువాన్లు (సుమారు రూ.12 లక్షలు) అందిస్తున్నారు. ఈ మొత్తాన్ని పదేళ్లపాటు విడతలవారీగా చెల్లిస్తారు. అదే రెండో బిడ్డకు 50 వేల యువాన్లు, మొదటి బిడ్డకు 10 వేల యువాన్లు ఇస్తున్నారు. వీటితో పాటు ఉచిత వైద్య పరీక్షలు, ఏడాది పాటు పాలు వంటి అదనపు ప్రయోజనాలు కూడా కల్పిస్తున్నారు. సెంట్రల్ చైనాలోని టియాన్మెన్ నగరంలోనూ రెండో బిడ్డకు జన్మనిచ్చే తల్లులకు నగదు సాయంతో పాటు, చిన్నారికి మూడేళ్లు వచ్చేవరకు నెలనెలా భత్యం ఇస్తున్నారు. మూడో బిడ్డ పుడితే ఈ భత్యం ఇంకా ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా, ఇల్లు కొనుగోలు చేసేందుకు ప్రత్యేక సబ్సిడీ కూడా అందిస్తుండటం విశేషం. ఈ పథకాల ప్రభావంతో ఆ నగరంలో గతేడాది జననాల రేటు 17 శాతం పెరిగినట్లు అధికారిక నివేదికలు చెబుతున్నాయి. దశాబ్దాల పాటు కఠినంగా అమలు చేసిన 'ఒకే బిడ్డ' విధానాన్ని 2016లో రద్దు చేసినప్పటికీ, చైనాలో జననాల రేటు పడిపోతూనే ఉంది. 2016లో 1.8 కోట్లుగా ఉన్న జననాల సంఖ్య, గతేడాదికి 95 లక్షలకు పడిపోయింది. ఇదే పరిస్థితి కొనసాగితే 2100 నాటికి చైనా జనాభా 80 కోట్లకు పడిపోవచ్చని ఐక్యరాజ్యసమితి నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకే చైనా ప్రభుత్వం ఈ భారీ ప్రోత్సాహకాల మార్గాన్ని ఎంచుకుంది.

## ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

-మొదటిపేజీ తరువాయి



భయపెట్టినా వెనకడుగు వేయకపోవడంతో, రాజకీయంగా అక్కడ, ఆ ప్రాంతంలో వైసీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుంది. చంద్రబాబు గారు స్వయంగా ప్రోత్సహిస్తూ, తన వాళ్లతో చేయిస్తున్న ఈ దారుణాలతో, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

హనుమంతుడి స్ఫూర్తితోనే పాకిస్థాన్‌పై 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్‌తో పాటు యావత్ ప్రపంచానికి భారత్ బలమేంటో స్పష్టంగా చూపించామని ఆయన అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మేము పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం తప్ప, అక్కడి సాధారణ పౌరులను కాదు" అని స్పష్టం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. "భారతదేశం కోసం అల్లూరి వంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది. అడవి నుంచి విప్లవ జ్వాలను రగిలించి, గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధీశాలి ఆయన" అని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం అల్లూరి వీరోచితంగా పోరాడారని అన్నారు. "బానిసత్వంతో కాకుండా ఆత్మాభిమానంతో బతకాలని అల్లూరి జీవితం మనకు నేర్పుతుంది" అని పేర్కొన్నారు. ఆయన జన్మించిన గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ సేవా సమితి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్), భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.

# ఇంటిలోన్లు త్రాగినీటి సమస్య అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తా

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సుపరి పాలనలో తొలి అడుగు" కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ ఆశీస్సులు అందజేస్తున్నారని రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం రెండవరోజు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాఘవాపురం, గరగలంపాలెం, కోటి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఏడాదిలో ఆ కుటుంబానికి చేకూరిన లబ్ధితో పాటు కుటుంబానికి ఏమైనా సమస్యలు ఉంటే అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తానని వెంకటరమణ చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రుల చిరకాల స్వప్నం పోలవరం, రాజధాని అమరావతి పనులు



కేంద్ర సాయంతో శరవేగంగా నడుస్తున్నాయన్నారు. నియోజవర్గంలో ప్రధానంగా ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి లోన్లు, త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. నెల రోజుల్లో ఇంటి నిర్మాణానికి విధి విధానాలు ఖరారు అవుతాయని, సత్యసాయి తాగునీటి పంపింగ్ స్కీం ప్రభుత్వమే నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని త్వరలో నిధులు మంజూరు చేసి, తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. ఒంటరి మహిళలకు, 60 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ రావట్లేదు తమ దృష్టికి వచ్చిందని, అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలన్నింటిని త్వరమే పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ సమన్వయంతో ముందుకు సాగుతుందని, ఏ గ్రామం వెళ్ళిన ప్రజలు నిర్భయంగా ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ అడపా వీరబాబు, తెదేపా నాయకులు కంటే నాగ కేశవరావు, సర్పంచ్ ముంద్రు గాంధీ, బండి ప్రసాద్, అడపా సత్యనారాయణ,వుల్లి మణేశ్వరరావు, రాయపాటి రమేష్, చదువు సూర్యచంద్రం, అడపా శివ, వెంకట్రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానంద పార్క్ లో ఆ మహనీయుని వర్ధంతి...

నేటి యువత వివేకానందున్ని ఆదర్శంగా తీసుకోవాలి..
సజ్జన్ సమాజ ఇంటర్నేషనల్




**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** ఈరోజు స్థానిక కాకినాడలోని వివేకానంద పార్కులో సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 123వ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ సభ్యులు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాకినాడ జిల్లా అధ్యక్షులు రాజేష్ గారు మాట్లాడుతూ యుగ సంస్కర్త, స్ఫూర్తి ప్రదాత అయిన స్వామి వివేకానంద ప్రాచీన మరియు ఆధునిక తత్వాలకు వారధి మరియు సారధి అని కొనియాడారు. నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శనీయమని యువకులు ఆయన మార్గంలో నడిచి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విటల్, అఖిల్, పావని, సఫియ, అర్జున్, బాషా, రిషిక తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ నిధులతో కాకినాడలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్...

స్థలాన్ని పరిశీలించిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడలో స్కిల్ డెవలప్మెంట్ సెంటరు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు కాకినాడ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ ఐటిఐ ప్రాంగణంలో ఉన్న స్థలాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోసన్ సగిలి తో కలిసి ఎంపీ సానా సతీష్ బాబు గారు పరిశించారు. స్థలం సంబంధించి వివరాలు ఇంజనీర్లు మాస్టర్ ప్లాన్ ద్వారా ఎంపీ సానా సతీష్ బాబు గారికి, జిల్లా కలెక్టర్ షణ్మోసన్ సగిలి కు వివరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు మాట్లాడుతూ తన ఎంపీ నిధుల నుండి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. యువతలో నైపుణ్య శిక్షణలో పెంపొందించేందుకు అవకాశం కలిగే విధంగా దీన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాట్లు సంబంధించి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు తరపున నిడదవోలు వీరేంద్ర పర్యవేక్షిస్తున్నారు.

**38కోట్లుతో క్యాన్సర్ సెంటర్...**

కాకినాడలో 38 కోట్లతో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుచేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోసన్ సగిలి , రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు పేర్కొన్నారు. ఐటిఐ ప్రాంగణంలో ఉన్న స్థలాన్ని క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓఎన్ జి సి 32కోట్లు సి ఎస్ ఆర్ ఫండ్స్ తోను, మిగిలిన 6 కోట్ల కేంద్రప్రభుత్వ నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లు పేరాబత్తుల రాజశేఖర్ , కర్రీ పద్మశ్రీ, నాయకులుతోట నవీన్ , జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఐటిఐ ప్రిన్సిపాల్ వర్మ,ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి, పి ఎ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు .

# చింతూరు డివిజన్లో అక్రమ సిమెంట్ ఇటుకల తయారీకి అనుమతులు ఉన్నాయా?

ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఇటుక తయారీ, వ్యాపారం జరుగుతుంటే అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారు?
ఏజెన్సీ లో మరియు జాతీయ రహదారి పై ఉన్న సిమెంట్ ఇటుక బట్టి ల పై చర్యలు ఎందుకు లేవు??
ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అధికారులకు సూటి ప్రశ్న.



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు డివిజన్ లో ఏజెన్సీ చట్టాలు విరుద్ధంగా కొందరు ఇటుకల తయారీ మరియు వ్యాపారం కొనసాగిస్తుంటే చర్యలు తీసుకోవలసినటువంటి అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను శుక్రవారం ఒక ప్రకటనలో అధికారులను సూటిగా ప్రశ్నించారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో ఏ రకమైన స్థిర,చర వ్యాపారాలు చేయకూడదని నిబంధనలు ఉన్నాయి అని ఏజెన్సీ చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరైనా ఏజెన్సీలో వ్యాపారాలకు పాల్పడితే అధికారులు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని ప్రశ్నించారు. చింతూరు డివిజన్లో సిమెంట్ ఇటుకలు, బూడిద ఇటుకలు, మట్టి ఇటుక బట్టీల వ్యాపారం ఎద్దేచ్చగా కొనసాగుతున్న, వ్యాపార నిర్వహులైన వారి పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని తెలిపారు. ఇటువంటి వ్యాపారం చేస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో తెలపాలని డిమాండ్ చేశారు. ఇటుకల తయారీకి కరెంటు వాడుతున్నారని, అసలు విద్యుత్ శాఖ వారు విద్యుత్ సరఫరా ఎలా ఇస్తున్నారని ఆ శాఖపై మండిపడ్డారు. ఏ వ్యాపారం కొనసాగాలన్న దానికి విద్యుత్ అవసరమని అలాంటి విద్యుత్ శాఖ వారు చట్టాలను ధిక్కరించి చేస్తున్న వారికి సహకరిస్తున్నారని మండి పడ్డారు. విద్యుత్ మీటర్లు ఇచ్చి కరెంట్ సప్లై చేయటంతో వారి అక్రమ వ్యాపారుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వికసిస్తుందని. ఏజెన్సీ ప్రాంతంలో ఏ రకమైన వ్యాపారాలు కూడా చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్నారని దీని మూలానే ఏజెన్సీ ప్రాంతం గిరిజనులకు అన్యాయం జరుగుతుందని వ్యక్తపరిచారు. ఒకపక్క న్యాయస్థానాలు ఏజెన్సీలోని అక్రమాలు అన్నీ కూడా తొలగించాలని ఉత్తర్వులు ఇస్తుంటే, అధికారులు మాత్రం న్యాయస్థానాల ఉత్తర్వులకు విరుద్ధంగా అక్రమాలను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. ఏజెన్సీలో నడుస్తున్న ఇటుక వ్యాపారల పై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేదంటే ఉద్యమ బాట తప్పదని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# 10న రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్స్ సమావేశాలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ నెల 10 న మెగా పేరెంట్స్ సమావేశాలు జరగనున్నాయి. ఈ రాష్ట్ర వ్యాప్త మెగా పేరెంట్-టీచర్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ రెండవ ఎడిషన్, మెగా పేటీఎం 2.0 సమావేశం జూలై 10న జరుగుతుందని పాఠశాల విద్యా శాఖ ప్రకటించింది. ఈ ప్రతిపాదిత మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 2.0ను జూలై 5 న నిర్వహించాలని అనున్నప్పటికీ మెరుగైన సంసిద్ధత, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామాల పెద్దలు, సామాజిక సేవా కర్తల భాగస్వామ్యాన్ని పెంచడానికి జూలై 10 కి వాయిదా వేసినట్లు పాఠశాల విద్యా శాఖ మంగళవారం ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు (డిఇఓలు), ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్లు (ఆర్జెడిలు) మరియు అదనపు జిల్లా ప్రాజెక్టు సమన్వయకర్తలకు సమన్వయ ప్రణాళిక, ప్రత్యక్ష పర్యవేక్షణపై సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశిస్తూ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆ శాఖ ఆదేశాలు జారీ చేసింది. సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు అదనపు జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్లు, డిఇఓలు, జిల్లా కలెక్టర్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ తగు కార్యాచరణ మార్గదర్శకాలను జారీ చేసింది. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య సహకారాన్ని మెరుగు పరచడం,విద్యార్థుల భవిష్యత్తుకు మరింత బలమైన పునాది వేయడం ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ మెగా పేరెంట్స్ టీచర్ సమావేశపు ప్రధాన లక్ష్యమైన ఈ కార్యక్రమంలో అందరినీ కలుపుకొని ప్రభావవంతంగా విద్యా హక్కు చట్టం - 2009, జాతీయ విద్యా విధానం- 2020కి అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాఠశాల విద్య డైరెక్టర్ విజయ్ రామరాజు కోరారు. 7 డిసెంబర్ 2024న జరిగిన మొదటి మెగా పేటీఎం విజయవంతం అయిన తర్వాత ఈ చొరవను మరింత విస్తృతం చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్సును రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,061,135 విద్యా సంస్థల్లో నిర్వహిస్తారని, 74.96



లక్షల మంది విద్యార్థులు, 3.32 లక్షల మంది ఉపాధ్యాయులు, 1.49 కోట్ల మంది తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు సహా 2.28 కోట్ల మంది పాల్గొనే అవకాశం ఉంది. విద్యార్థుల విద్యా పురోగతి, బోధన ప్రమాణాలు, మౌలిక సదుపాయాల అవసరాలపై తల్లి దండ్రులతో చర్చించడానికి ఉద్దేశించిన ఈ సమావేశంలో తమ పిల్లల విద్యా ప్రగతి గురించి ఉపాధ్యాయులతో తల్లి, దండ్రులు మాట్లాడటానికి ఇదొక చక్కని అవకాశం, వేదిక. విద్యా సంస్థల పురోగతిని గురించి కూడా తెలుసు కోవచ్చు. ఏవైనా సమస్యలను చర్చించవచ్చు. ఇది కాకుండా, విద్యార్థుల ఉత్సాహాన్ని పెంచడానికి ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తారు. విద్యార్థుల విద్యా, సామాజిక వృద్ధిని వివరించే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ఉపాధ్యాయులు పంపిణీ చేస్తారు. ప్రధాన ఉపాధ్యాయుల నేతృత్వంలో జరిగే బహిరంగ సమావేశాలు పాఠశాల పనితీరు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి లక్ష్యాలపై చర్చిస్తాయి. ఇంకా అదనపు కార్యకలాపాల్లో భాగంగా సరదా ఆటలు, కుటుంబ ఫోటో బూత్‌లు, గ్రీన్ పాస్‌పోర్ట్ కార్యక్రమం కింద తల్లి పేరు మీద ఒక చెట్టు నాటండి (ఏక్ పెడ్ మా కే నామ్") ప్రచారం ఉంటాయి. సానుకూల పేరెంటింగ్, మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన, పిల్లల అభివృద్ధి వర్క్‌షాప్‌లపై సెషన్లు కూడా నిర్వహిస్తారు. విద్యార్థులు లీప్ యాప్ ద్వారా మొక్కల పంపిణీ కోసం నమోదు చేసుకోవచ్చు. సమగ్ర విద్యార్థుల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం ఈ చొరవ లక్ష్యం.

## ఏ ఎస్పీ కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతా రామరాజు జయంతి వేడుకలు



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్** అల్లూరి సీతా రామరాజు జయంతి సందర్భంగా స్థానిక ఎడిషనల్ ఎస్పీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతూ అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ లో ఉన్న విశాఖపట్నం జిల్లాలోని పాండ్రంకి గ్రామం లో1897 జూలై 4 వ తేదీన క్షత్రియ కుటుంబంలో జన్మించిన అల్లూరి సీతా రామరాజు భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని గిరిజన ప్రజల అభివృద్ధికి కృషి చేసి ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యమనే మహాశక్తినీ ఎదురొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతా రామరాజని తెలిపారు. సీఐ తెల్లం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ లో భాగంగా ఉన్న విశాఖపట్నం జిల్లాలోని ఆదివాసీ గిరిజన ప్రజల సంక్షేమం కోసం, వారి అభివ్రృద్ధి కొరకు పోరాటం చేసిన గొప్ప మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు అని తెలిపారు. ఎస్సై రమేష్ మాట్లాడుతూ తూర్పుగోదావరి,విశాఖపట్నం, పశ్చిమగోదావరి జిల్లాల్లో చురుకుగా పాల్గొని బ్రిటిష్ వారిని గడగడ లాడించారని పేర్కొన్నారు. అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## .అంతర్ జిల్లాల ఈతల పోటీలకు ఈనెల 6వ తారీఖున ఎంపికలు....



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** పదవ సబ్ జూనియర్, జూనియర్ అంతర్ జిల్లాల ఈత పోటీలకు సంబంధించి బాల బాలికలకు ఎంపికలు ఈనెల ఆరవ తేదీన కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో గల స్విమ్మింగ్ పూల్ నందు జరగనున్నాయి. ఈనెల 19, 20 వ తేదీల్లో విశాఖపట్నంలోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో పదవ సబ్ జూనియర్, అంతర్ జిల్లాల ఈత పోటీలు జరగనున్నాయి. వీటి కోసం ఈత పోటీలో పాల్గొనే బాల బాలికలకు కాకినాడ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహిస్తారు. 2008 సంవత్సరం మొదలుకొని 2014 సంవత్సరం వరకు మధ్య పుట్టిన బాల బాలికలను జిల్లా జట్టు ఎంపిక చేయడం జరుగుతుంది. ఇందులో పాల్గొనదలచిన వారు ఉదయం తొమ్మిది గంటలకు హాజరు అవ్వాలని అధ్యక్షుడు పెద్దిరెడ్డి సతీష్, ముఖ్య సలహాదారుడు మంగా వెంకట శివరామకృష్ణ కోరారు. ఇందులో పాల్గొనదల్చినవారు వయోద్రువీకరణ పత్రం తీసుకురావాలని అసోసియేషన్ కార్యదర్శి ఇరుసుమల్ల రాజు కోరారు. మిగతా వివరాల కోసం ఇరుసుమల్ల రాజు 92466 90466 ను సంప్రదించవలసిందిగా కోరడమైనది.

## రాష్ట్ర గవర్నర్ కి పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన రూరల్ ఎమ్మెల్యే పంతం...



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జేఎన్టీయూ అల్యూమిని ఆడిటోరియం లో జరిగే 11వ స్నాతకోత్సవ కార్యక్రమం లో పాల్గొనడానికి కాకినాడ విచ్చేసిన సందర్భంగా పోలీస్ పెరడ్ గ్రౌండ్స్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కి హెలిపాడ్ వద్ద పుష్ప గుచ్చము అందించి స్వాగతం పలికిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

విశ్వంవాయిస్

## రామరాజులంక,గండిపేట ప్రజల రోడ్డు సమస్యను పరిశీలించిన మాజీ మంత్రి గొల్లపల్లి



**రాజోలు నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** మలికిపురం మండలం రామరాజు లంక గ్రామంలో గండిపేట దగ్గర రోడ్డు సమస్యను పరిశీలించిన మాజీ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ గొల్లపల్లి సూర్యారావు.ఈ సందర్భంగా స్థానిక ప్రజానికం అక్కడున్నటువంటి పరిస్థితులను గొల్లపలికి వివరించారు,అలానే గ్రామస్తులు మాట్లాడుతూ పంచాయతీ వారి దృష్టికి ఈ విషయాన్ని పలుమార్లు తీసుకువెళ్లిన ఎటువంటి ప్రయోజనం లేదని, నియోజకవర్గ ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని ఇచ్చాము అని అన్నారు.సదరు విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యపై గొల్లపల్లి సూర్యారావు పంచాయతీ కార్యదర్శి వారికి ఫోన్ చేసి మాట్లాడి అక్కడ ఉన్నటువంటి రోడ్డు సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రావి గోపాలకృష్ణ, నియోజకవర్గం నల్లి శివకుమార్,సీసీఎఫ్ సొసైటీ అధ్యక్షులు నల్లి బాలకృష్ణ,గుర్రం జాషువా అడబాల జానకిరావు, రాపాక రమేష్, నూకరాజు,ఈదా సుబ్రహ్మణ్యం,అమల దాసు నూకరాజు,ఈద నాగరాజు,శ్రీను మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## "సుపరిపాలన లో తొలి అడుగు" నేడు రాయవరం ఎమ్మెల్యే వేగుళ్ళ రాక..



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** మండపేట నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన రాయవరంలో కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలనపై ప్రజలతో ముచ్చటిస్తూ, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమం గూర్చి వివరించనున్నారని రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సీనియర్ టిడిపి నాయకులు ఉండవల్లి రాంబాబు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయవరం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా వంగవీటి రంగా జయంతి



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట పట్టణంలో స్థానిక కరాచి సెంటర్ వద్ద పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో దివంగత వంగవీటి రంగా 78వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు మచ్చా నాగు, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, సాధనాల చక్రపాణి, పెదపాటి సత్తిబాబు, కందుల శ్రీను, పెందుర్తి ప్రదీప్, శెట్టి రవి, పాలచర్ల శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో మరిన్ని ఆవిష్కరణలు రూపొందించాలి..

## రాష్ట్రగవర్నర్ అబ్దుల్ నజీర్... ఘనంగా జెఎన్టియుకె 11వ స్నాతకోత్సవం వేడుకలు....







**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవం శుక్రవారం యూనివర్శిటీలోని అలూమ్ని ఆడిటోరియంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్, యూనివర్శిటీ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు అమెరికాలోని బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట) ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఆయనకు గౌరవ డాక్టరేట్ (హానరిస్ కాసా)ను ప్రధానం చేశారు. స్నాతకోత్సవంలో ఉపకులపతి సివిఎస్ఆర్కె ప్రసాద్, రెక్టార్ కెవి రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ వి రవీంద్రనాధ్, ఓఎస్ డి కోటేశ్వరరావు, డైరెక్టర్లు, కెఎన్టియుకె కళాశాలల ప్రిన్సిపాల్స్ వేదికపై ఆసీనులయ్యారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ పిహెచ్డి అవార్డు గ్రహీతలు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ యువత ధైర్యంగా, విభిన్నంగా ఆలోచించాలని, సమస్యలను ఎదుర్కొని విజయబావుటా ఎగురవేయాలన్నారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటి, ఇ-మొబిలిటీ, రెన్యూవబుల్ ఎనర్జీ, లాజిస్టిక్స్, రోబోటిక్స్, బయోటెక్నాలజీ, నానో టెక్నాలజీ, అన్వేషణ, పరిశోధన, తాత్విక ఆలోచనలతో సాంకేతికతను ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. సరికొత్త బోధనా పద్ధతులతో డిజిటల్ ప్లాట్ఫాన్ను ఏర్పర్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. క్వాంటమ్ మిషన్ వలన 2026 కల్లా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. పరిశోధకులు మరిన్ని ఆవిష్కరణ చేపట్టాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచించారు. ముఖ్యఅతిథి కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట) మాట్లాడుతూ సాంకేతిక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అగుమెంటెడ్ రియాల్టీల ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు స్టార్టప్ల కోసం ఏర్పాటయ్యే ఇంక్యుబేషన్ సెల్స్ విశిష్టతను తెలిపారు. భారతదేశంలో ప్రతీ సంవత్సరం 25 లక్షల మంది గ్రాడ్యుయేట్లు, 3.5లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారన్నారు. భారత్లోని యూనివర్శిటీ గ్రాడ్యుయేట్లు చైనాతో పోలిస్తే ఒక రెట్లు ఎక్కువ అని, అమెరికాతో పోలిస్తే రెండింతలు ఎక్కువన్నారు. ఉపకులపతి సివిఎస్ఆర్కె ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వంతో తీర్చిదిద్దాలని, మార్పులు చేయడంలో ధైర్యం, దృఢ నిశ్చయం, పెద్ద కలలు కనే సాహసం మరియు సాంకేతిక కార్యకలాపాలలో లోతైన పరివర్తనకు ధైర్యం అవసరమని పట్టభద్రులకు సూచించారు. అనంతరం ఉపకులపతి ప్రసాద్ గవర్నర్ అబ్దుల్ నజీర్ని శాలువాతో సత్కరించి మెమెంటోను బహూకరించగా రెక్టార్ కెవి. రమణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ రెడ్డి , ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రాజ్ భవన్ అధికారులు, జెఎన్టియుకె పాలక మండలి సభ్యులు, ఇన్చార్జి రిజిస్ట్రార్ వి రవీంద్రనాధ్, ఓఎస్డి డి కోటేశ్వరరావు, డైరెక్టర్లు, మాజీ ఉపకులపతులు, జెఎన్టిటియుకె కళాశాలల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, విద్యావేత్తలు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, ప్రొఫెసర్లు, విభాగాధిపతులు, టీచింగ్ %డ% నాన్ టీచింగ్ సిబ్బంది, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, పిహెచ్ అవార్డు గ్రహీతలు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం విప్లవ వీరునికి ఘన నివాళులు..

## జిల్లాలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు..



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్య సాహసాలు వెలకట్టలేనివి, ఆయన అందించిన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం నిలుస్తుందుదని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమం, సీతారామరాజు స్మారక కళా వేదిక ఆధ్వర్యంలో కాకినాడ నాగమల్లితోట జంక్షన్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం ఇతర జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగిలించడంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కీలక పాత్ర పోషించారన్నారు. భారతదేశంలో బ్రిటీష్ వారు చేస్తున్న దోపిడిపై గిరిజన ప్రజల్లో చైతన్యం రగిలించడంలో విశేష కృషి చేసిన సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన కొనియాడారు. గిరిజన ప్రజలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికి ఆయన ధైర్య సాహసాలు స్ఫూర్తిగా నిలుస్తాయాని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు స్వతంత్ర పోరాటంలో గిరిజనులపై బ్రిటీషర్లు చేస్తున్న దౌర్జన్యాలపై పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారన్నారు. తన పోరాటపటిమతో తెల్లవారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో అల్లూరి సీతారామరాజు స్మృతి వనం ఏర్పాటుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీసానా సతీష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో డీటీడబ్ల్యూవో ఎన్.నాగమల్లేశ్వర రావు, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు, అల్లూరి సీతారామరాజు స్మారక కళా వేదిక ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులకు కళ్ళే కాదు చెవులు, బుద్ధి చేడింది

### అభివృద్ధి సంక్షేమం టిడిపి సొంతం....

### ఎమ్మెల్సీ తోట విమర్శలకు ఎమ్మెల్యే వేగుళ్ళ కౌంటర్




**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** వైసిపి నాయకులకు కళ్ళే కాకుండా చెవులు బుద్ధి చెడిందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఎద్దేవా చేశారు. మండపేట టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తమకు మతి చెడిందని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తాము చేసిన సంక్షేమ అభివృద్ధి వైసీపీ నాయకులకు కనబడటం లేదా అని తను విమర్శించిన మాట వెనక్కి తీసుకుంటున్నానని ఇప్పుడు కళ్ళతో పాటు చెవులు, బుద్ధి కూడా చెడిందని ఘాటుగా విమర్శించారు. అధికారం చేపట్టిన ఏడాది కాలంలో చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ల ఆదేశాల మేరకు సుపరిపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తునట్లు చెప్పారు. ఇంకా ఏదైనా చేయాల్సి ఉంటే వాటిని సంబంధించిన వివరాలను నేరుగా ప్రజల నుంచి సేకరిస్తున్నామని పేర్కొన్నారు. ఇంటింటికి దండం పెట్టుకుంటూ వెళ్లిపోకుండా ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గత రెండు రోజులుగా మండపేట నియోజకవర్గంలోని గ్రామాల్లో, వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తాము హామీలు ఇవ్వలేదని చెప్పడం లేదని ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తామని పేర్కొన్నారు. నెరవేర్చిన హామీలను మాత్రమే ప్రచారం చేస్తున్నామన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కాకి లెక్కలు చెబుతున్నారని విమర్శించారు. జగన్ అయితే ఒక్క హామీ కూడా టిడిపి అమలు చేయాలేదని చెబుతున్నారని పేర్కొన్నారు. తల్లికి వందనం లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి ఇచ్చిన విషయం వైసిపి నేతలకు కనబడటం లేదా అంటూ ప్రశ్నించారు. పెన్షన్లు పెంచి పంపిణీ చేసిన అంశం వారికి కనిపించడం లేదని పేర్కొన్నారు. ఉచిత గ్యాస్ కనిపించడం లేదా అని అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. కళ్ళు కనిపించడం లేదన్న మాటను వెనక్కి తీసుకుంటున్నానని కళ్ళు ఒకటే కాదని చెవులు బుద్ధి పనిచేయడం లేదని విమర్శించారు. తాము రూ వెయ్యి దాటితే ప్రభుత్వం ద్వారా వైద్యం చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని దాని అమలు చేశారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యంగా టిడ్కో అపార్ట్మెంట్లు ఉచితంగా ఇస్తామని చెప్పి అధికారం లోని వచ్చారని విమర్శించారు. ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఏమీ చేయలేకుండా రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని విమర్శించారు. పది లక్షల కోట్లు అప్పుచేసి కూటమి ప్రభుత్వానికి అప్పుచెప్పారని విమర్శించారు. అపార అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ఒక్కొక్క హామీని వరసగా అమలు చేసుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నీ వైసీపీ పక్కన పెట్టిందని దుయ్యబట్టారు. దీనిని టిడిపి పట్టాలు ఎక్కించిందని తెలిపారు. 2028 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రకటించారని చెప్పారు. వైజాగ్ స్టీల్ ప్లాంటు పోయిందని పేర్కొన్నారని ఇప్పుడు కేంద్రం రూ 1200 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. రైల్వే జోన్ ఉసునే మరిచిపోయిన వైసీపీ విమర్శించే అర్హత లేదని ఇప్పుడు రైల్వే జోన్ సాధించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. ఇకనుంచి అయినా తప్పుడు మాటలు మాట్లాడకుండా చేసిన పనులను మెచ్చుకొని చేయని పనులను ప్రతిపక్ష హోదాలో ఉన్న తమరు అడగాలని కోరారు. ప్రజలను మోసగించడం తప్ప వేరే వ్యవహారం వైసీపీ నాయకులకు లేదని పేర్కొన్నారు. ఈ సమావేశం లో మండపేట పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ చంద్రు శ్రీ వర ప్రకాష్, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

## కామ్రేడ్ సాంబశివరావు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

### పీ.డీ.ఎస్.యూ, ఏ.ఐ.కె.ఎం.ఎస్,ఐ.ఎఫ్.టీ యూ ప్రజా సంఘాలు

### సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పాపారావు




సాంబశివరావు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే ఆయనను కోర్టులో హాజరుపరచాలని పీ.డీ .ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ,ఐ.ఎఫ్.టీ.యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీకట్ల వెంకటేశ్వరరావు,అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమా శంకరం,పివైఎల్ నాయకులు చింతా రాజా రెడ్డి,అంబటి కృష్ణ తదితరులు ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకులుగా,గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శిగా పని చేస్తున్న కామ్రేడ్ పాపారావు, సాంబశివరావును ఈరోజు విజయవాడలోని సింగ్ నగర్ లో జిల్లా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి తీసుకెళ్లారని తెలిపారు.కామ్రేడ్ పాపారావు గుంటూరు జిల్లాలో సీనియర్ పార్టీ నాయకులుగా జిల్లా పార్టీకి బలమైన నేతగా ఉన్న కామ్రేడ్ పాపారావు ఆయన నమ్మిన సిద్ధాంతాల కోసం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తున్నాడని అన్నారు.మార్క్సిజం, లెనినిజం,మావో ఆలోచన దృక్పథంతో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం ప్రజా పోరాటాలను కొనసాగిస్తున్న కామ్రేడ్ పాపారావు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కామ్రేడ్ పాపారావు పీడిత, తాడిత ప్రజల పక్షాన దాదాపు 40 సంవత్సరాలుగా ప్రజల హక్కుల కోసం పోరాటం నిర్వహిస్తున్నారని అన్నారు.అట్టడుగు వర్గాల ప్రజల కోసం,మైదాన ప్రాంత గిరిజన హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని అన్నారు.ఈ మధ్యకాలంలో అనారోగ్యానికి గురైనట్లు తెలిపారు.ఇప్పటివరకు పోలీసులు ఆయన అరెస్టును ప్రకటించకపోవడం దారుణమని అన్నారు . పోలీసుల వల్ల కామ్రేడ్ పాపారావుకు ప్రాణహాని తలపెట్టే అవకాశం ఉందని,కావున తక్షణమే పోలీసులు కామ్రేడ్ పాపారావును కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు.కామ్రేడ్ పాపారావు అరెస్టు పట్ల ఆయన భార్య రజియా తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు కామ్రేడ్ పాపారావు కుటుంబ సభ్యులకు అరెస్టు సమాచారాన్ని అందించాలని,ఆయన అరెస్టును బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ ప్రకారం అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటల్లో కోర్టులో హాజరుపరచాలని తెలిపారు.కామ్రేడ్ పాపారావు ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని,ఆయన అక్రమ అరెస్టును సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నేతలు,వివిధ ప్రజా సంఘాల నాయకులు, పౌర హక్కుల నేతలు, తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## కేశవరంలో రంగా జయంతి...



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, బెజవాడ బెబ్బులి వంగవీటి మోహన రంగా జయంతి కేశవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు . రంగా జయంతి వేడుకల్లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెం కన్నబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. రంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సలాది శివ, అల్లంపల్లి కిశోర్ , కూసు దొరజీ , కుర్ర రవి , ముక్కపాటి రాజు,ముక్కపాటి చిన్నబాబు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
శనివారం 5 జూలై 2025
www.viswamvoice.com


# తాటిపాక జంక్షన్ సుందరీకరణకు క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆర్డీవో కే మాధవి





**రాజోలు విశ్వం వాయిస్ న్యూస్ జూలై 4:** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాను సారం తాటిపాక (జంక్షన్) 4 రోడ్ల కూడలిని సర్వాంగ సుందరంగా ఆహ్లాదకరం గా తీర్చిదిద్దడంతోపాటు రాకపోకలు సులభతరం గా కొనసాగేందుకు ప్రత్యే క కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆర్డీవో కె మాధవి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జిల్లా స్థాయి అధికారులతో కలిసి జంక్షన్ సుందరీక రణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ముందుగా కూడలి చుట్టు ప్రక్కల భూ ఆక్రమణలను గుర్తించి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచిం చారు. కళ తప్పిన కూడళ్లతో ఇంతకాలం బోసిపోయిన కూడళ్ళు కొత్త రూపు సంత రించుకోనున్నదన్నారు. కూడలి సర్వాంగ సుందరంగా ముస్తాబు కానున్నదన్నారు. పగలంతా వివిధ రకాల పెయింటింగ్లు, రాత్రంతా విద్యుత్ దీపాల వెలుగులతో నవ్య శోభ సంతరించుకుం టుందన్నారు అభివృద్ధికి ఆమడ దూరంలోఉన్న కూడలికి కొత్త కళను రానున్న దన్నారు ఆహ్లాదకరమైన వాతావరణం ఆహ్వానం తోఎటుచూసినా పచ్చని మొక్కలు, మనసుకు హత్తుకునే చిత్రాలు, మై మరిచిపోయేలా సుందరీక రించాల్సి ఉందన్నారు రాత్రి వేళయితే మిళుమిళు కుమనే విద్యుత్ వెలుగులు కళ్లని జిగేల్ మనేలా ఏర్పాటు చేయాలన్నారు. కూడలిలో ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడేలా జంక్షన్ ను తీర్చిదిద్దాలన్నారు. అన్ని రకాల వాహనాల పాదచా రుల రాకపోకలకు ఇబ్బం దులు తలెత్తకుండా అనువు గా తీర్చిదిద్దాలన్నారు విశాలమైన రోడ్లు,ఆధునిక హంగు లతోకూడలిని సుందరీక రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఇ బి రాము, జిల్లా రవాణా అధికారి డి శ్రీని వాసరావు, తాసిల్దార్ రాజోలు తాసిల్దార్ సిహెచ్ భాస్కర్, మామిడికుదురు తాసిల్దార్ పి సునీల్ కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నా రు.

# నర్సాపురం బైపాస్ జాతీయ రహదారి భూ సేకరణపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




**అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూలై 4:** కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్, ఎలైన్మెంట్ నరసాపురం బైపాస్ జాతీయ రహదారి ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు సేకరించిన భూముల సరిహద్దులలో ఫెన్సింగు లేదా స్తంభాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రైల్వే జాతీయ రహదారుల భవనాలు శాఖ అధికారులను ఆదే శించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రైల్వే లైన్ మరియు నరసాపురం బైపాస్ రోడ్డు భూసేకరణ పురోగతిపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇప్పటి వరకు రైతుల నుండి సేకరించి రైల్వే రహ దారులు భవనాల శాఖకు అప్పగించిన భూముల సరిహద్దులలో ఫెన్సింగ్ లేదా స్తంభాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో భూసేకరణ లో సాధించిన పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి నిశాంతి ఆర్డీవో లు పి శ్రీకర్ కే మాధవి డి అఖిల జాతీయ రహదా రులు భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ టి నిక్కి క్రేజీ భూసేకరణ సూప రింటెండెంట్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు. అమలాపురం జూలై 4: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా ప్రజలకు సుపరిపాలన అందిం చే దిశగా అమలు చేస్తు న్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకై పలు సంస్కరణలను తీసుకుని వచ్చిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి తెలిపారు. శు క్రవారం జిల్లా స్థాయి అధికారుల తో సమావేశం నిర్వహించి పి జి ఆర్ ఎస్ మరియు ముఖ్యమంత్రి వర్యుల పర్యటనలో అందిన ముఖ్యమంత్రి వర్యులు హామీ ల పరిష్కార స్థితిగతులపై సమీక్షించారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రతి సోమవారం ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్న శాఖల జిల్లా అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఒక టేబుల్ ను ఏర్పాటు చేసుకొని అర్జీదారు ల నుండి అర్జీలను ముందుగా స్వీకరించి అర్జీలపై ప్రాథమిక పరిశీలన చేస్తూ కిందిస్థాయి అధికారులతో పరిష్కార సరళ పై సంప్రదించి అర్జీదారులతో సహా జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ వేదిక వద్దకు వెళ్లి స్వీకరించిన అర్జీల పరిష్కార స్థితిగతులపై వివరణ ఇస్తార న్నారు. ప్రజా సంతృప్తి కొలమానంగా ప్రతి అధికారి నూటికి నూరు శాతం నాణ్యతతో అర్జీలకు పరి ష్కార మార్గాలు చూపాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రతి జిల్లా స్థాయి అధికారి ముం దుగా అర్జీలను స్వీకరించి వాటి పరిష్కార స్థితిగతులపై విచారించి తదుపరి పరిష్కార సరళిని జిల్లా కలెక్టర్ జాయిం ట్ కలెక్టర్లకు వివరించాలన్నా రు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అందిన అర్జీలను పరిష్కా రాన్ని వేగవంతం చేస్తూ అర్జీదారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేకూర్చాలని సూచించారు ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ రాజకుమారి పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి పి కృష్ణమూర్తి, ఏవో కాశి విశ్వే శ్వరరావు జిల్లాస్థాయి అధికా రులు తదితరులు పాల్గొన్నా రు

## క్రమ శిక్షణ బాలికలకు రక్షణ కవచం



రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ద్రాక్షారామలో టెన్త్ క్లాస్ విద్యార్థిని, విద్యార్థులకు మానసిక నైపుణ్యాలు ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో ఆయన వివరించారు. ఎవరైతే గురువుల మాట వింటారో వాళ్ళే ఉన్నత స్థానాల్లో నిలుస్తారని హితవు పలికారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్,లాంటివి ఉపయోగించరాదని తెలిపారు.శక్తి యాప్ గురించి వివరించి అందరూ యాప్ ఉపయోగాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రధానోపాధ్యాయులు పి.శేఖర్ మాట్లాడుతూ చదువు మీద తప్ప ఇతర వ్యాపాకాలపై దృష్టి నిలప కూడదన్నా రు.10 వ తరగతి చదువుతున్న కోన అభిశ్రీ జన్మదినం అని,ఈ అమ్మాయి పబ్లిక్ ఎగ్జామ్స్ లో 590 మార్కులు పైగా సాధింస్తు దని,స్టాఫ్ సెక్రటరీ అరవ విస్సు చెప్పగా వెంటనే కేక్ రప్పించి శుభాకాంక్షలు తెలిపి పబ్లిక్ పరీక్షలలో 590 పైగా మార్కులు తెచ్చుకోవాలని ఆశీస్సులు అందించి పిల్లల పట్ల తనకున్న అభి మానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమములో పీడీ ఆని శ్రీనివాస్, ఉమ, టీచర్స్, మహిళా పోలీస్ సిబ్బంది దుర్గ,శ్యామల పాల్గొన్నారు.

# నరసాపురంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న గుత్తుల సాయి



**ముమ్మిడివరం విశ్వం వాయిస్ న్యూస్** నరసాపురం పట్టణంలోని 40, 41, 39, 18 బూత్లలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పడిన తెలుగుదేశం %-% జనసేన %-% బీజేపీ కూటమి ప్రభుత్వం పరిపాలనలో పారదర్శకత, ప్రజలకు నేరుగా లాభం చేకూర్చే పాలన, ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రానికి కొత్త దిశను, అభివృద్ధి రీతిని అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్' లో హామీలను ఒకటొకటిగా అమలు చేస్తున్నరని పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఇలాంటి పథకాల ద్వారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని రామరాజు ప్రజలకు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రతి నియోజకవర్గంలోని ప్రజల అవసరాలు, అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకొని, వాటికి త్వరితగతిన పరిష్కారం అందించడం కోసం ప్రత్యేకంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పాలన సాగిస్తామన్న నిబద్ధతను కూడా రామరాజు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి మరియు నరసాపురం నియోజకవర్గ పరిశీలకులు గుత్తుల సాయి, రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ మాజీ ఎ యం సి ఛైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ రన్నింగ్ పోటీలకు ఎన్నికైన జస్వంత్ కు రూ.20 వేలు ఆర్థిక సహాయం



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 11 నుంచి 15 వరకు నేపాల్ లో జరిగే అంతర్జాతీయ పరుగు పోటీలకు ఎంపికైన మేడిశెట్టి జస్వంత్ కు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. రామచంద్రపురంకు చెందిన జస్వంత్ ఇటీవల జరిగిన12 వ ఓపెన్ నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పరుగు పోటీలు 3000 మీటర్లు విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన విషయం తెలిసిందే. రామచంద్రపురంకు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చిన జస్వంత్ ను ప్రోత్సహిస్తూ మంత్రి సుభాష్,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం ద్వారా రూ.20 వేలు సహాయం అందించి ప్రోత్సహించారు.అలాగే ఆదర్శ ఐక్య సంఘం సభ్యులు మరో రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు.అంతర్జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.జస్వంత్ కు మంచి శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయికి తీసుకొచ్చిన కోచ్ కె. నాగార్జున ను పలువురు అభినందించారు.

# సజ్జన్ సమాజ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వివేకానంద 123వ వర్ధంతి



కాకినాడ విశ్వం వాయిస్ న్యూస్ :-కాకినాడలో స్థానిక వివేకానంద పార్కులో సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 123వ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా సంస్థ సభ్యులు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ యుగ సంస్కర్త,స్ఫూర్తి ప్రదాత అయిన స్వామి వివేకానంద ప్రాచీన మరియు ఆధునిక తత్వాలకు వారధి మరియు సారధి అని కొనియాడారు.నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శనీయమని యువకులు ఆయన మార్గంలో నడిచి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విటల్, అఖిల్,పావని,సఫియ, అర్జున్,బాషా,రిషిక తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి రంగా విగ్రహానికి పూలమాల అలంకరణ చేసి నివాళులర్పించిన గన్నవరపు శ్రీనివాస్



**పి గన్నవరం విశ్వం వాయస్ న్యూస్ ::** స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 78వ జయంతిలిపురస్కరించుకొని పి.గన్నవరం వైస్సార్సీపీ మండల అధ్యక్షులు యన్నాబత్తుల ఆనంద్ ఆధ్వర్యంలో పి.గన్నవరం నియోజకవర్గ వైస్సార్సీపీ కో-ఆర్డినేటర్ .గన్నవరపు శ్రీనివాసరావు. ముఖ్య అతిధిగా పాల్గొని స్థానిక అక్విడేట్ వద్ద గల స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమం నక్క వెంకటేశ్వరావు. అడ్డగల వెంకట సాయిరాం. మందపాటి కిరణ్ కుమార్.దొమ్మేటి దుర్గారావు. పులిచెట్టి బాబి.పుచ్చకాయల నరసింహమూర్తి.కొక్కిరి రవికుమార్. దూనబోయిన రవిచంద్ర. యర్రంశెట్టి ప్రసాద్. కరణం సాయి. కొర్లపాటి చిట్టిబాబు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## వంగవీటి రంగాకు ఘన నివాళి




**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం పట్టణం కాపుసంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 78 వ పుట్టినరోజు ఘనంగా నిరహించారు. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,రామచంద్రపురం పట్టణ కాపు సంఘం అధ్యక్షులు తోగరు బ్రహ్మాజీరావు, రామచంద్రపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి శ్రీధర్ మరియు పట్టణ కాపు సంఘం నాయకులు ఇతర కమ్యూనిటీ నాయకులు,పట్టణ ప్రముఖులు,కాపుసంఘం పెద్దలు పాల్గొని నివాళి అర్పించినారు.

## నర్సాపురపుపేట గ్రామంలో క్షయ వ్యాధి నివారణ ప్రతిజ్ఞ



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం రూరల్ నర్సాపురపుపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భరతలక్ష్మి క్షయ వ్యాధి గ్రస్తుల కొరకు వారి కుటుంబ సభ్యులకు పోషకాహార కిట్లులను, గ్రామ సర్పంచ్ చాప్రాడి వరలక్ష్మితో కలిపి అందించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో క్షయ వ్యాధి ప్రతిజ్ఞ చేయించినారు. జిల్లాలో ఏడు ట్రీట్మెంట్ యూనిట్లలో ప్రస్తుతం 780 కేసులు చికిత్స పొందుతున్నారని,టీబి ముక్తభారత్ అభియాన్ లో భాగంగా క్షయ వ్యాధి గల వ్యక్తులతో దగ్గర సంబంధం గల వారికి, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్న వారికి,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రస్తుతం స్క్రీనింగ్ చేస్తున్నామని, వ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స అందిస్తున్నామని తెలిపినారు. రామచంద్రపురం ట్రీట్మెంట్ యూనిట్లో ప్రస్తుతం 124 కేసులో చికిత్స పొందుతున్నాయని, వారిలో 15 మంది కో ఇన్ఫెక్షన్ ఉందని వారికి ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని తెలిపారు.గ్రామ పెద్దలు చంద్రు సూరిబాబు,గ్రామ సర్పంచ్ చాట్రాడి వరలక్ష్మి పోషకాహారపై పలు విష్యాలు తెలియజేసారు. అలానే డాక్టర్ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ గ్రామంలో అనుమానిత టీబి లక్షణాలు ఉన్న 23 మందికి కళ్ళే పరీక్షలు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఎమ్ఓ వెంకటేశ్వరరావు,డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేష,జిల్లా ఎస్టి ఎల్ ఎస్ రాఘవేంద్రరావు, రామచంద్రపురం టి యు,ఎస్ టి ఎస్ డీ.లీలావతి,ఎస్ టి ఎల్ ఎస్ భాను బేగం, సూపర్వైజర్లు వై వైకుంఠ రావు,జి రత్నం,డి రాజేశ్వరి,మరియు గ్రామస్తులు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి కృతివేంటి పెర్రాజు పంతులు కాలేజీ విద్యార్థై




**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం స్థానిక శ్రీ కృతివేంటి పెర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అల్లూరి సీతారామాజు జయంతి సదస్సు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో అధ్యక్షులు డా.ఎ న్.వి.రమణ అల్లూరి సీతారామారాజు మన్యం ప్రజల కోసం చేసిన పోరాటాలు మరియు జాతీయతా భావాలుపై అవగాహన కలిగించారు.అల్లూరి దేశం కోసం చేసిన పోరాటాలు విద్యార్థులుకు తెలియజేశారు.అలానే అల్లూరి సీతారామరాజు మన రామచంద్రపురం మన పాఠశాలో చదువుకోవడం చాలా గొప్ప విషయంగా ఉందని,వారిని ఆదర్శంగా తీసుకోవాలని హిస్టరీ అధ్యాపకులు పి.భరిల్లు వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అందరూ పాల్గొనారు.

# నేటి సమాజానికి అల్లూరి సీతారామరాజు మార్గమే శిరోధార్యం

## శంఖవరంలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత దేశ స్వాతంత్ర్య అతివాద సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అనుసరించిన విప్లవ మార్గమే నేటి సమాజానికి కూడా శిరోధార్యమని కాకినాడ జిల్లా టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యులు, శంఖవరం జనసేన పార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ పిలుపును ఇచ్చారు. పరాయి దేశ పాలనా దాస్యశృంఖలాల కబంధ హస్తాల నుంచి భారత దేశ ప్రజల విముక్తి కోసం నిరంతరం అలుపు ఎరుగని పోరాటం చేసి కడకు తన ప్రాణాలనే త్యాగం చేసిన అమరుడు అల్లూరి సీతారామరాజు పోరాటపటిమ మన దేశ ప్రజలు అందరకూ స్ఫూర్తి దాయకమని మేకల కృష్ణ వివరించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను శుక్రవారం ఉదయం 9 గంటలకు ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఈనాడు పూర్వ పాత్రికేయుడు బొర్రా వీరవెంకటసత్యనా రాయణ, బొర్రా వీరవెంకట సత్యనారాయణ (పాల కేంద్రం), బొమ్మిడి వెంకట సత్యనారాయణ, కొల్లుబోయిన భగవాన్, మేకల కృష్ణలు పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంజలి ఘటించారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలు, విశాఖ, మన్యసీమ ప్రాంతాల్లో గిరిజనుల పట్ల బ్రిటిష్ పాలకులు క్రూర, హింసాయుత, అన్యాయ, అక్రమ పరిపాలన కొనసాగించారని పేర్కొన్నారు. నాటి బ్రిటీష్



పాలకుల అకృత్యాలకు బలైపోతున్న గిరిజనులు, దేశం స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం బ్రిటిషర్లను ఎదిరించి అమరుడైన అల్లూరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరిప్రార్థించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి బ్రిటిషు తెల్లదొరల పాలన పోయినా కానీ బ్రిటిష్ కాలం కన్నా దారుణంగా కొంత మంది మన నల్లదొరలు పరిపాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. నల్లదొరల నిరంకుశ పాలనకు ఉదాహరణను కూడా చెప్పారు. కోటనందూరు – కత్తిపూడి రాదారిపై రాత్రీ, పగలూ అధిక బరువుల క్వారీ లారీలని అక్రమంగా రవాణా చేస్తూ ప్రజలకు ప్రాణం సంకటంగా మారిన ప్రమాదం ఘటనలను నిరోధించమని మండల, డివిజన్, జిల్లా అధికార్లకు ప్రజావాణి, రిజిస్టర్ పోస్టు ద్వారా, స్వయంగా విన్నవించిన కానీ ఏ శాఖాధికారీ పట్టించు కోలేదని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్వారీ లారీలను నిరోధించమని శాంతియుతంగా గాంధేయ వాదంతో విన్నవించు కొంటున్నాం. తీరు మారకపోతే భవిష్యత్తులో అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో మరో ప్రజాపోరాటం తప్పదని మేకల కృష్ణ హెచ్చరించారు. జయంతి అనంతరం ఆహూతులు, ప్రజలలకు మిఠాయిలను పంచారు. ఈ కార్యక్రమంలో గాడికొయ్యల బుల్లబ్బాయి, మేకల వెంకట అప్పారావు టలశోక్ఊ, సురకాసుల నాగేశ్వరరావు, పాల పర్తి నాగేశ్వరరావు, గాది నారాయణ రావు, ఆకుల చిన్నేషు, దూరిపూడి భద్రరావు, పడాల వెంకట రమణ, గంద్రేటి శ్రీను, మైనం సత్యనారాయణ, కొల్లుబోయిన రాజు, సూర్యనారాయణ గంద్రేటి వెంకటేష్, సకిరెడ్డి బాబి, ములగపల్లి చిన్నా, గంద్రేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఇర్రిపాకలో విద్యార్థులకు భోజనం వడ్డించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణి



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ప్రతిరోజూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి, జగ్గంపేట కో–ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి అన్నారు. శుక్రవారం ఆమె జగ్గంపేట మండలంలోని ఇర్రిపాక గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డిస్తూ, భోజన నాణ్యతను పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి ఉపయోగించే బియ్యం స్టాక్, వంటకు ఉపయోగించే పదార్థాలు, వంటగది పరిశుభ్రతపై సమగ్రంగా విచారణ జరిపారు. విద్యార్థులకు వడ్డించే భోజనంలో పురుగులు లేదా ఇతర అనారోగ్యకర అంశాలు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. తరగతి గదులను పరిశీలించిన అనంతరం, ప్రస్తుతం పిల్లలకు అందుతున్న వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో, విద్యార్థులకు అందుతున్న వసతులను సమీక్షించేందుకు ఈ పాఠశాల సందర్శించాను అని ఆమె తెలిపారు.

## ఘనంగా గోనేడ గ్రామంలో వంగవీటి రంగా జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన కిర్లంపూడి మండల జనసేన అధ్యక్షుడు ఉలిసి ఐరాజ్ మరియు కాప్స్ రాక్స్ సభ్యుడు మద్దూరి సత్యనారాయణ



**జగ్గంపేట విశ్వం వాయిస్ న్యూస్** జగ్గం పేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో బడు గు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపు ఉద్యమ నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన కిర్లంపూడి మండల అధ్యక్షుడు ఉలిసి ఐ రాజ్ మాట్లాడుతూ, వంగవీటి రంగా సామాజిక సమానత్వానికి, కాపు సమాజ హక్కుల కోసం జీవితాన్ని అర్పించిన మహానేత అని పేర్కొన్నారు. కాప్ రాక్స్ సభ్యుడు మద్దూరి సత్యనారాయణ మాట్లాడుతూ, స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ త్యాగాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని, ఆయనే కాపు సమాజ అభ్యున్నతికి మార్గదర్శి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, కాపు సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

రాష్ట్ర విశ్వజన కళా మండలి అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు



**తాళ్ళరేవు , విశ్వం వాయిస్ న్యూస్:** ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలని విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా పుస్తకాలు యూనిఫామ్ విద్యాసామగ్రి సైతం తమ వద్దే కొనాలని నిబంధనలు పెట్టడం చాలా దారుణమని అన్నారు .కార్పొరేట్ విద్యాసంస్థలు జారీ చేస్తున్నాయి తప్పక తల్లిదండ్రులు కొనుగోలు చేస్తున్నారు, తల్లిదండ్రులకు తెలిసినా కూడా తమ పిల్లలను ఇబ్బంది పెడతారని ఒక కారణంగా అడగలేకున్నారు . మధ్యతరగతి ప్రజలు ఇటు ప్రైవేటు పాఠశాలలకు పంపలేక అటు ప్రభుత్వ పాఠశాలలకు పంపలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని స్కూళ్లలో మరుగుదొడ్లు క్రీడా ప్రాంగణాలు కూడా లేకుండా పలు పాఠశాలలో నిర్వహిస్తున్నారని ఇది చట్ట విరుద్ధమని అన్నారు. ఎంత జరుగుతున్నా అధికారులు మాత్రం అటువైపుకు చూడకపోవడం దారుణం అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలను చర్యలు చేపట్టాలని ఏడుకొండల డిమాండ్ చేశారు.

## జులై 5న జగ్గంపేటలో మెగా జాబ్ మేళా

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి: టిడిపి నేత దాసరి సీతారామకృష్ణ

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేటలో జూలై 5న శనివారం నాడు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి సీతారామకృష్ణ పిలుపునిచ్చారు. జాబ్ మేళా ప్రచార రథం గోకవరం మండలంలోని తంటికొండ గ్రామానికి చేరుకోవడంతో, స్థానిక టిడిపి నేతలు మేళా గురించి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి సీతారామకృష్ణ మాట్లాడుతూ, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మరియు కాకినాడ వికాసా సంయుక్తంగా ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గంలోని జగ్గంపేట, గోకవరం, గండేపల్లి, కిర్లంపూడి మండలాలకు చెందిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ మేళాలో సాఫ్ట్‌వేర్, ఫార్మా, బ్యాంకింగ్, బీపీఓ, టెక్నికల్ రంగాలకు చెందిన సుమారు 33 కంపెనీలు పాల్గొంటున్నాయని, వాటిలో 1,350 మందికి



ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. పదో తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన, 40 ఏళ్ల లోపు వారు అర్హులు అని పేర్కొన్నారు. ఉద్యోగాల జీతం రూ.13,000 నుంచి రూ.45,000 వరకు ఉండే అవకాశముండి, కొంతమేర భోజనం, వసతి వంటి సౌకర్యాలు కూడా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి బాబి, నాగం వెంకటపతి, బదిరెడ్డి రవి, చింతల నాగేశ్వరరావు, గుండెపూడి శ్రీధర్, జుట్ట వీరయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు విడుదల

మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, బలరామకృష్ణలు ప్రారంభించిన వేళ

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు విడుదల చేశారు. సీతానగరం మండలం పురుషోత్తపట్నంలోని ఎత్తిపోతల ప్రత్యేక పూజల అనంతరం మంత్రితో పాటు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణలు మోటార్లను ప్రారంభించి, నీటి విడుదలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, 'నా సేన నా వంతు' రాష్ట్ర నాయకురాలు బత్తుల వెంకట లక్ష్మి, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, రైతులు, కూటమి నేతలు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ, "రాష్ట్రంలో సాగునీటి రంగానికి ఈ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. గతంలో టీడీపీ హయాంలో రూ.72,000 కోట్లు కేటాయించగా, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ కేవలం రూ.32,000 కోట్లు మాత్రమే కేటాయించింది. అందులోనూ రూ.21, 000 కోట్లు ఖర్చు చేయడం దురదృష్టకరం" అని విమర్శించారు. గత ఐదేళ్ల పాలనలో కాలువలు, రిజర్వాయర్లు, డ్రైనేజీలకు మెయింటెనెన్స్ జరగలేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. "అన్నమయ్య ప్రాజెక్టు, పులిచింతలలో జరిగిన ప్రమాదాలు గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనాలు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,040 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల్లో 450 పాడైపోవడం వల్ల 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందలేదు" అని వివరించారు. ప్రస్తుత



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టిందని, మొదటి సంవత్సరంలోనే ఓఅండ్ఎం (ఆపరేషన్ %ఆ% మెయింటెనెన్స్) కోసం రూ.700 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. "జూలైలో రూ.90 కోట్లు, సెప్టెంబర్‌లో రూ.260 కోట్లు, మే నెలలో రూ.360 కోట్లు విడుదల చేశాం. ఇది రైతుల పట్ల మా నిబద్ధతకు నిదర్శనం" అన్నారు. గోదావరిలో 14 అడుగుల ఎత్తుకు నీరు చేరిన వెంటనే మోటార్లు ప్రారంభించే విధంగా సాంకేతిక పర్యవేక్షణ జరుగుతుందని అధికారులు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం సాగునీటి రంగాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభాగ్యులకు అన్నదానం

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలోని తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ద్వారా అనేక సంవత్సరాలుగా అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తున్నారు. మండలంలోని పలువురికి భోజనాలు స్వీట్లు ఫ్రూట్స్ అందజేశారు. శుక్రవారం నాటికి 917రోజులు అవుతుందని తాళ్లరేవు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ బిళ్ళకుర్తి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రహ్మర్పన్ అభాగ్యులకు అన్నదానం గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం కొనసాగిస్తున్నామని, మండల పరిధిలోని పలు గ్రామాల్లోని అభాగ్యులైన ప్రజలకు ఆహారము మరియు ఆర్థిక సహాయాలు లైన్స్ క్లబ్ ప్రతినిధులు మరియు దాతల సహకారంతో అందిస్తున్నామని తెలిపారు. కొందరు అభాగ్యులకు గృహాలు లేని వారికి గృహాల నిర్మాణం కొరకు కొందరు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేస్తున్నారని,చాలామంది దాతలు వారి పుట్టిన రోజు సందర్భంగా మరియు వివాహ వార్షికోత్సవ సందర్భంగా మరియు కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఇలా చాలామంది వారి వారి కుటుంబాల ద్వారా లయన్స్ క్లబ్ ప్రోత్సాహంతో అన్నదానానికి ముందుకు వస్తున్నారని, అన్నదానం కార్యక్రమం నిర్వహించడానికి సహకరిస్తున్న దాతలకు లయన్స్ క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పలువురు మాట్లాడుతూ మండల పరిధిలోని లయన్స్ క్లబ్ సేవలు అత్యధికంగా ముందుకు కొనసాగించడం సంతోషకరమని, అనాధలకు అభాగ్యులకు



అన్నదానం వస్త్ర దానం లయన్స్ క్లబ్ ద్వారా చేయడం వారి సేవాస్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బిళ్ళకు శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు దాతలు పాల్గొన్నారు .

## ఘనంగా జగ్గంపేటలో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు జగ్గంపేటలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ "రోశయ్య గారు రాజకీయ శిఖరంగా ఎదిగి, అన్ని పార్టీల నాయకులకు, అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శంగా నిలిచిన నేత. ఆయన శ్రమశీలి, ఆర్థిక క్రమశిక్షణకు ప్రతీక. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనత సాధించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారు" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కంచర్ల శ్రీనివాస్ (పద్మ ఇండస్ట్రీస్), వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగారాజు, వి. నాగసత్య, కంచర్ల బాబు, నమశ్శివాయ, వీర్రాజు గుప్తా, పొట్టి రాజేష్, రామానుజ, తాతబాబు, సాయిబాబు, బోండా నూకబాబు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి నివాళులు



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్** స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించి స్మృతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ తో పాటు ఈ కార్యక్రమం లో పాల్గొన్న అదనపు ఎస్పి ఏ.వి.ఆర్.పి.బి.ప్రసాద్ సిబ్బందికి అల్లూరి సీతారామరాజు గొప్పతనం గురించి వివరించి మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ , అడిషనల్ ఎస్పీ, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

శనివారం 5 జూలై 2025
www.viswamvoice.com





# భవన నిర్మాణాల్లో చెస్ వసూళ్లను కార్మికుల సంక్షేమానికే ఉపయోగించాలి

## కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.. 52 మందికి ఎలక్ట్రికల్ సోదరులకు ఈ.ఎస్.ఐ గుర్తింపు కార్డులు అందజేత

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక విక్రమహాల నందు జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ సోదరులు అనునిత్యం ప్రమాదపు అంచున ఉన్నటువంటి ఎలక్ట్రికల్ సోదరులను గుర్తించి వారికి ఈఎస్ఐ సుమారుగా 52 మందికి ఈఎస్ఐ గుర్తింపు కార్డులు అందించడం జరిగినది,ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియజేసినారు.అనంతరం భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం నారా చంద్రబాబునాయుడు వంద రోజులు మేనిఫెస్టోలో భాగంగా అసంఘటిత కార్మికులందరినీ కూడా మంచి చేస్తామని భరోసా ఇచ్చి ఈరోజుకి 450 రోజున సుమారుగా అవబోతున్నది కానీ ఈరోజు వరకు కూడా కార్మిక శాఖ డిపార్ట్మెంట్ నుంచి కార్మికులకు ఒక రూపాయి కూడా అందని పరిస్థితి తయారైనదని మరి గతంలో బిఓసి కార్డు ఉన్నవారికి 110 రూపాయలు కట్టించుకుని రెన్యువల్ 60 రూపాయలు కట్టించుకుని చేసి ఉన్నారు కానీ, దానివల్ల ఎటువంటి ఉపయోగం లేని పరిస్థితి తయారయిందని తద్వారా కార్మికులకు మ్యారేజ్ స్కీమ్ గాని



డెలివరీ స్కీములు గాని సహజ మరణం స్కీమ్ గాని యాక్సిడెంట్ అయినచో పరిహారం కానీ యాక్సిడెంట్ లో చనిపోయిన యెడల పరిహారం ఎక్స్గ్రేషియా అందించే విధానం గాని, ఎన్ఎసి నేషనల్ అకాడమీ కోర్సులో ట్రైనింగ్ అయ్యి టూల్ కిట్స్ అందించే విధానం ఏమీ లేవు, మేము ఏదైతే బిల్డింగులు కడుతూ ఉన్నాము మా పేరు చెప్పి చెస్ విధానం వసూలు చేసి అది కార్మికుడికే వర్తింప చేయాలి, ఆ సొమ్మును వేరే వాళ్ళకి బదిలీ చేస్తూ కార్మికులకు ఒక శాపంగా తయారు చేస్తున్నారని, అలాగే కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గతంలో అసెంబ్లీలో శ్రామికులు చెస్ నుంచి వచ్చిన సొమ్ము కోట్లు ఉన్నదని తెలియజేసినారు,అలాగే ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణ నుంచి 800 కోట్లు వచ్చే ఉన్నది మరి కార్మికులు సంబంధించి 40,000 క్లెయిమ్స్ నిలిచిపోయిన ఇంతవరకు కూడా ఏదీ కూడా ఒక రూపాయి కూడా కదలని స్థితిలో ఉన్నది ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,కార్మిక శాఖ మంత్రి సుభాష్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గాని వెంటనే కార్మికుల పట్ల ప్రత్యేక తీసుకొని మాకు రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ కూడా అందజేయాలని ఈ సందర్భంగా బొజ్జా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎంవిజివి ప్రసాద్, సలహాదారులు కాకినాడ బాబు,వెంకట గోపాల కృష్ణారెడ్డి,ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ,వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి గంగాచార్యులు, సెక్రెటరీ ఆసప శ్రీనివాస్,బుజ్జి, స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఆముదాలపల్లి కామేశ్వరరావు, ట్రెజరర్ సుదర్శన్ షణ్ముఖం, యూనియన్ ఆర్గనైజర్ చల్ల వరప్రసాద్, కమిటీ మెంబర్స్ నిమ్మలపూడి రవివర్మ, ప్రసన్న కుమార్,ఊర్ల శ్రీరాములు, జనిపే పూర్ణచంద్రరావు, ఉత్తరాల సోమేశ్వరరావు, ఎడ్ల శేఖర్,చందు తదితరులు ఎలక్ట్రికల్ సోదరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి...

స్మార్ట్ మీటర్లు వలన ప్రజలు చాలా ఇబ్బందులు గురి

స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి...

చంద్రబాబు, లోకేష్ ప్రజల్ని మోసం చేస్తున్నారు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదానీ కంపెనీతో సెకీ ద్వారా చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేసారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దీనిపై వెంటనే ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. ది రాజమండ్రి ప్రెస్క్లబ్లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో టీకే మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసిన సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఆదానీ సంస్థ ఉద్యోగులు ఇళ్లకు వస్తే వాటిని తీసుకుని బద్దలు కొట్టాలని పిలుపు నిచ్చారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఇండ్లకి బిగించడానికి వస్తే ప్రజలందరూ నారా లోకేష్ చెప్పినట్టుగా స్మార్ట్ మీట్లను బద్దలు కొట్టాలనిలన్నారు. ఇళ్లకు, కమర్షియల్ కాంప్లెక్స్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. సెల్ఫోన్ను రీచార్జ్ చేసుకున్నట్టుగా ప్రతీ నెలా రీచార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఎవరైనా స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఇళ్లకు వస్తే ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దీనిపై వ్యతిరేకంగా మాట్లాడిన చంద్రబాబు, లోకేష్ ఇప్పుడు స్పందించకపోవడం చాలా దారుణమన్నారు. జగన్ ఆదానీ కంపెనీతో 7 వేల మెగా వాట్ల 25 సంవత్సరాలకు సోలార్ పవర్ సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చి వారి ద్వారా 1750 కోట్ల రూపాయల లంచాలు అందుకున్నట్టు ఎఫ్.బి.ఐ. ఎప్పుడో అమెరికాలో కేసు పెట్టిందన్నారు. ఆదానీ, జగన్లపై చర్యలు తీసుకోకుండా ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్తో మాట్లాడి ఈ విషయాన్ని పక్కదారి పట్టేలా చేసారని ఆరోపించారు. మోదీ అలా చేయకపోతే జగన్, ఆదానీ ఇప్పటికే అమెరికా జైలు ఊచలు లెక్కపెట్టేవారన్నారు. మోదీకి అదానీకి బినామీగా వ్యవహరిస్తున్నారని అందువల్లనే ఆయనకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ఇళ్లకు వచ్చి విద్యుత్ రీడిరగ్లు తీసే పనిలో చాలా మంది ఉపాధి పొందుతున్నారని ఈ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే బిల్లు తీసేవారు బిల్లులు ఉద్యోగ ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారన్నారు. చంద్రబాబు వెంటనే సెకీ ద్వారా జరిగిన ఈ ఒప్పందాన్ని రద్దు చేస్తారో.. చేయరో చెప్పకపోతే ఆయనకు కూడా ఈ వ్యవహారంలో వాటాలు ముట్టినట్టుగానే భావించాల్సి ఉంటుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వలంటీర్ల జీతాలను 10 వేలకు పెంచుతానని 2 లక్షల 70 వేల మందికి భవిష్యత్తు లేకుండా చేసి మోసం చేసారని ధ్వజమెత్తారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు జేటీ రామారావు, సిటీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పట్నాల శ్రీనివాసరావు, తూర్పుగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబీ, పీసీసీ సభ్యులు కిశోర్కుమార్ జైన్, కేకేసి జిల్లా అధ్యక్షులు దొంతుమళ్ల రాజ్కుమార్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు జయలలిత తదితరులు పాల్గొన్నారు.

# రాధారంగా మిత్రమండలి ఆధ్వర్యంలో వంగవీటిరంగా 78వ జయంతి ఘన నివాళి

## వంగవీటి రంగా ఆశయాలను ఆదర్శంగా తీసుకొవాలి

## రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు వడ్డీ మురళి

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలో రాధారంగా మిత్రమండలి ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.శుక్రవారం స్థానిక ట్రైనింగ్ కాలేజీ వద్ద ఉన్న వంగవీటి రంగా విగ్రహం వద్ద వంగవీటి రంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు వడ్డీ మురళి మాట్లాడుతూ రంగా వంటి నాయకులు నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన మన మధ్య లేకపోయినా ఆయన చిరస్మరణీయులుగా నిలిచారని కొనియాడారు. ఇప్పటికీ యువత వంగవీటి రంగా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని కొనసాగుతూనే ఉంటుందని, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఆయన చిరస్మరణీయులుగా నిలిచిపోయారని అన్నారు.. త్వరలోనే ట్రైనింగ్ కాలేజీ వద్దనున్న జక్కంపూడి, వంగవీటి మోహన్ రంగ విగ్రహాల ఆవిష్కరణ చేస్తామని, జక్కంపూడి గణేష్, రాజా ఆధ్వర్యంలో 20 వేల మందితో ఈ విగ్రహావిష్కరణ జరుపుతామని ఆయన వెల్లడించారు.. అనంతరం ట్రైనింగ్ కాలేజీలోని విద్యార్థిలకు పుస్తకాలు పంపిణీ చేశారు.వక్కపాటి మురళి మాట్లాడుతూ వంగవీటి రంగా లాంటి నాయకులు తమ గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని, ఆయన ఆశయాలు అందరికీ స్ఫూర్తిదాయకమని, నాయకత్వ లక్షణాలు వంగవీటి రంగా నుంచి చూసి నేర్చుకున్నామని అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన



ఆవేదన వ్యక్తం చేశారు. రంగా ఆశయాలను ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు కొనసాగుతామని యువతకు పిలుపునిచ్చారు.త్వరలో దివంగత నేతలు సుభాష్ చంద్రబోస్, వంగవీటి రాధా, జక్కంపూడి రామ్మోహన్ రావు జరగబోవు విగ్రహావిష్కరణకు భారీ సంఖ్యలో అభిమానులు హాజరవుతారని, విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ముందస్తు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడపా అనిల్, మానే దొరబాబు, అడపా వరప్రసాద్, ఇసుకపల్లి శ్రీనివాస్,సాధాని జగదీష్,కర్రీ సూర్యనాయుడు, అల్లాటి రాజు,ఆకుల సతీష్ చంద్ర, కొండేటి సుధా,సూరజ్ కుమార్,కోడి కోట వంగవీటి మోహన్ రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి కాపునాడు ఆధ్వర్యంలో ఘనంగా వంగవీటి జయంతి వేడుక

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక దేవిచౌక్ లో గల కాపునాడు కార్యాలయం వద్ద రాజమండ్రి కాపునాడు కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా వంగవీటి మోహన్ రంగ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మధ్యతరగతి ప్రజల కోసం శ్రీవాణి డెంటల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో దంత వైద్య శిబిరం, అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి వైద్య శిబిరం, బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు. సుమారు 500 మంది వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాజమండ్రి నగర అధ్యక్షులు వై శ్రీనివాస్, ఇతర నాయకులు, సంఘ పెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల కాపునాడు అధ్యక్షులు గుదే రఘు నరేష్, రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు ముమ్మిడి వీరబాబు, రాజానగరం అధ్యక్షులు కాళ్ళ చక్ర రావు, రూరల్ అధ్యక్షులు దేశినీడి రాంబాబు, నగర ప్రధాన కార్యదర్శి వురింకల సతీష్, రూరల్ ప్రధాన కార్యదర్శి పిల్లా దుర్గాప్రసాద్, నగర ఉపాధ్యక్షులు రుద్ర దుర్గాప్రసాద్,




కార్యదర్శులు ర్యాలీ రామకృష్ణ, తలారి శ్రీనివాస్, పార్లమెంట్ కార్యదర్శి దేవకివాడ చక్రపాణి, కార్మిక విభాగం అధ్యక్షులు నాగభూషణం, లాలాచెరువు గ్రామం కార్యదర్శి ఇంటి జయరాజ్, శంఖం జగదీష్, మునగాల భాస్కర్, నాయకులు రామినీడి మురళి, అల్లూరి శేషు నారాయణ, అడపా వరప్రసాద్, వడ్డీ రామకృష్ణ, యువజన విభాగం ఉపాధ్యక్షుడు కోరిమిల్లి నాయుడు, రూరల్ కార్యదర్శి పసలపూడి లక్ష్మీనారాయణ, యువజన విభాగం శివ సాయి గణేష్, రాజానగరం నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు బొమ్మల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అతిక్రమించిన ఏడు టిప్పర్లపై కేసు నమోదు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో ప్రభుత్వ, రోడ్డు రవాణాశాఖ నిబంధనలను అతిక్రమించి నిత్యం ప్రయాణిస్తున్న ఏడు టిప్పర్లపై అన్నవరం పోలీసులు శుక్రవారం కేసులు నమోదు చేసారు. అన్నవరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీహరిబాబు ఈ రోజు ఉదయం నుంచి దాదాపు సాయంత్రం వరకూ శంఖవరంలో వాహనాలకు తనిఖీలను నిర్వహించారు. ఓవర్ లోడు, మితిమీరిన వేగం, ప్రజలకు ఇబ్బంది కలిగించే రీతిలో టిప్పర్లు తిరగడాన్ని గుర్తించి ఏడు టిప్పర్లపై కేసులు నమోదు చేశారు. నిబంధనలను అతిక్రమించి రవాణా చేస్తున్న ఏడు టిప్పర్ లారీలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసామని ఎస్సై శ్రీహరిబాబు మీడియాకు తెలిపారు. వీటిని శనివారం కోర్టులో హాజరు పరుస్తామని, ఇంతే కాకుండా తమ తనిఖీలు నిరంతరం కొనసాగు తాయన్నారు. కోటనందూరు – కత్తిపూడి ప్రజా రవాణా రహదారిపై ఈ అక్రమ రవాణా వాహనాల ఆగడాలను నిరోధించాలని కోరుతూ వాటి యజమానుల నియంత పోకడలకు వ్యతిరేకంగా జిల్లా టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యుడు, శంఖవరం జనసేన పార్టీ అధ్యక్షుడు, స్వయం సేవాకర్త మేకల కృష్ణ గత కొంత కాలంగా ప్రజలు పక్షాన పోరాడుతున్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులకు కృష్ణ పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సానుకూల స్పందన కానరాక పోవడంతో చివరకు ప్రజా సమూహాలతో శాంతియుతంగా ధర్నా చేయడానికి గురువారం ప్రభుత్వ అనుమతిని కోరారు. ఈ నేపథ్యంలో పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు ఆదేశాల మేరకు అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు ఈ తనిఖీలు చేపట్టారు.

## చక్రధర్ హాస్పటల్లో ఉన్న పాపను పరామర్శించిన బత్తులవెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామానికి చెందిన మామిడాల సుబ్రహ్మణ్యం కుమార్తె ఇటీవల ప్రమాదవశాత్తు చేతికి గాయమై రాజమండ్రి చక్రధర్ హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుంటున్న విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో–ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి నేడు హాస్పిటల్ కి వెళ్లి చిన్నారిని పలకరించి తల్లితండ్రులతో మాట్లాడి వారికి మనోధైర్యం చెప్పడం జరిగింది. అనంతరం వైద్యులతో మాట్లాడి చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## లండన్ బిజినెస్ స్కూల్ నుండి శ్రియారెడ్డికి ఎంబీఏ పట్టా

ఆనందంలో తల్లిదండ్రులు

అనిల్రెడ్డి, షర్మిలారెడ్డి, ఎంఎస్ఆర్ కుటుంబం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** విశ్వవిఖ్యాత లండన్ బిజినెస్ స్కూల్ నుండి ప్రారిశ్రామిక వేత్త మేడపాటి అనిల్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకురాలు, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి దంపతుల కుమార్తె మేడపాటి హంసిని శ్రియారెడ్డి ఎంబీఏ పట్టా పొందారు. గురువారం ది రాయల్ ఫెస్టివల్ హాల్ ఆవరణలో జరిగిన కాంగ్రిగేషన్ కార్యక్రమంలో ఆమె తన పట్టాను అందుకున్నారు. ఇదే కార్యక్రమంలో పెప్సికో మాజీ చైర్మన్ ఇంద్రానుయి కూడా గౌరవ పురస్కారాన్ని అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి శ్రియారెడ్డి తల్లిదండ్రులు మేడపాటి అనిల్రెడ్డి, షర్మిలారెడ్డి, సోదరుడు అభినవ్ సిద్ధార్థ రెడ్డి, తాతయ్య వి.మనోహర్రెడ్డి, అమ్మమ్మ పద్మ, మేనమామ చైతన్యరెడ్డి, మేనత్త రమ్యలతో పాటు పలువురు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. శ్రియారెడ్డి రాజమహేంద్రవరంలో ప్రముఖ క్లాస్ 1 కాంట్రాక్టర్, సామాజికవేత్త, ప్రముఖ దాత స్వర్గీయ మేడపాటి సీతారామిరెడ్డి మనవరాలు.తన మనవరాలు సాధించిన ఘనతపట్ల నానమ్మ సుశీల ఆనందం వ్యక్తం చేశారు.

## జూలై 9న సమ్మెలో కార్మికులు పాల్గొనాలని పిలుపు.

హార్లిక్స్ ఫ్యాక్టరీ గేట్ మీటింగ్ లో సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరావు




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుని విజయవంతం చేద్దామని హార్లిక్స్ ఫ్యాక్టరీ గేట్ మీటింగ్ లో సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరావు పిలుపు నిచ్చాయి. శుక్రవారం బొమ్మూరు స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న హార్లిక్స్ ఫ్యాక్టరీ గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, 10 గంటల పని విధానాన్ని, అధిక గంటల పని విధానాన్ని, రాత్రి సమయంలో మహిళల పని చేయు విధానాన్ని తీవ్రంగా సంఘాలు వ్యతిరేకించాయి. వ్యవసాయ రంగంలో నూతన మార్కెట్ విధానాన్ని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని, రుణాల రద్దు చేయాలని, రైతులకు అన్ని విదాల సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణ రద్దు చేయాలని, స్మార్ట్ మీట్లని బిగించకూడదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కరెంటు చార్జీలు పెంపుతున్న తీవ్రంగా వ్యతిరేకించారు.కేంద్రంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్లకు వ్యతిరేకంగా, బిజెపి దాని అనుబంధ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం సత్తా చాటేందుకు జూలై 9 జరిగే సమ్మె ఒక మచ్చు తునకగా నిలబడాలని , తమ బలం చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి హార్లిక్స్ యూనియన్ కార్యదర్శి కర్రీ రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బి పవన్, జిల్లా నాయకులు టి. అరుణ్, ఎస్ ఎస్ మూర్తి, కె ఎస్ వి రామచంద్రరావు, బి పూర్ణిమరాజు, హార్లిక్స్ యూనియన్ నాయకులు డి. శేషరావు,రంగారావు తదితరులు పాల్గున్నారు.

# రంగా కాపు జాతిలో జన్మించడం మనందరి అదృష్టం

**ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు...**
**ఏడిద సీతానగరంలో సర్దార్ వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ...**



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** సర్దార్ వంగవీటి మోహనరంగా కాపు జాతిలో పుట్టడం మనందరి అదృష్టమని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండలంలోని ఏడిద సీతానగరంలో శుక్రవారం రంగా జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రిబ్బన్ కట్ చేసి విగ్రహాన్ని తోట ఆవిష్కరించారు. ఇప్పటికే 152 విగ్రహాలను ప్రసన్న పూర్ణ చంద్రరావు, గోడపాటి కేశవ దేవరాయలు తెలుగు రాష్ట్రాల్లో ప్రతిష్టించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా సీతానగరం విగ్రహం ఏర్పాటుకు దాతలు బుజ్జి, గణేష్ లు ముందుకు వచ్చినందుకు వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 ఏళ్ల క్రితం ఈ రాష్ట్రంలో ఒక ధృవతార పుట్టిందని, ఆ ధృవతారే వంగవీటి మోహనరంగా అని అన్నారు. రంగా కాపు కులంలో పుట్టడం ఆయన అదృష్టమని, అదే విధంగా కాపు జాతి కూడా అదృష్టంగా భావించాలన్నారు.
సామాన్య కుటుంబం నుంచి వచ్చిన రంగా అంచెలంచెలుగా ఎదిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకతను సంపాదించారని తెలిపారు. ఆయన దుర్మార్గమైన పరిస్థితుల్లో హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రంగా మరణించి దాదాపు 40 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆయన ఆశయాలను కొనసాగించేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. కాపు కులం ఒక బలమైన సామాజిక వర్గమని, పక్క వర్గాల వారిని కూడా కలుపుకుని, అండగా నిలుస్తూ కాపు ప్రతిష్టను పెంచాలని సూచించారు. గ్రామంలో ప్రతి కార్యక్రమం అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ చేయాలని చెప్పారు. గతంలో సర్పంచ్ ఎన్నికల్లో వరద చక్రవర్తి గెలవడం 60 ఏళ్లలో లేని గౌరవం అని గుర్తుచేశారు. అది వ్యక్తిగత గౌరవం కాదని, గ్రామంలోని కాపులందరి గౌరవమని తెలిపారు. చక్రవర్తి కూడా అందరిని కలుపుకుని గ్రామ అభివృద్ధికి పనిచేయాలని సూచించారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు మాట్లాడుతూ రంగా జీవిత చరిత్రను తెలియజేశారు. రంగా ఆశయాలు ఆయన ఆలోచన విధానం ఎంతో గొప్ప వని కొనియాడారు. అటువంటి గొప్ప నాయకుడు దురదృష్టవశాత్తు హత్యకు గురికావడం బాధాకరమన్నారు. రంగా లక్ష్యాలను, సిద్ధాంతాలను నేటి యువత అనుసరించి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కాపు యువత, రంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లింల అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యం

**ముస్లింలపై కపట ప్రేమ చూపిస్తున్నా అసదుద్దీన్ ఓవైసీ... తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్...**



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రం లో ముస్లింల సంక్షేమం అభివృద్ధి టిడిపి ప్రభుత్వంతో సాధ్య అవుతుందని తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ పేర్కొన్నారు. మండపేట తెలుగుదేశం కార్యాలయం లో శుక్రవారం సల్మాన్ మాట్లాడుతూ ఎంఐఎంఅధినేత అసదుద్దీన్ ఓవైసీ కర్నూల్ లో జరిగిన ముస్లిం పర్సనల్ లా బోర్డ్ సభను వైసీపీ – ఓవైసీ ల రాజకీయ సభగా మార్చేశారనీ మండిపడ్డారు. అసదుద్దీన్ ఓవైసీ కి నిజంగా ముస్లింలపై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే జగన్ హయాంలో ముస్లింలకు అన్యాయం జరిగినప్పుడు ఏమైపోయారనీ ప్రశ్నించారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఎందుకు మాట్లాడలేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అప్పుడు మాట్లాడని ఓవైసీ చంద్రబాబు నాయుడు పై, కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయటం సిగ్గుచేటని మండిపడ్డారు. కర్నూలు సభలో వక్ఫ్ కు సంబంధించిన అంశాల మీద మాట్లాడకుండా రాజకీయ అంశాలు ఎందుకు మాట్లాడారనీ ప్రశ్నించారు. ముస్లిం సమాజం ఓవైసీ మాటలను నమ్మే పరిస్థితిలో లేరని తేల్చి చెప్పారు. ఎందుకంటే ఉత్తరాది రాష్ట్రాల్లో ముస్లిం లు గెలుపొందే స్థానాల్లో ఎన్నికలు జరిగినప్పుడు ముస్లిం ఓటు బ్యాంకు ను చీల్చింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు . ఎంఐఎం పార్టీ అధినేతగా ఒక ఎంపీగా ముస్లిం సమాజానికి ఏమి చేశారో చెప్పాలని నిలదీశారు. టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ముస్లింల సంక్షేమం అభివృద్ధి కి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చంద్రబాబు నాయుడు పై విమర్శలను ఖండించారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం పైన విమర్శలు మానేసి తెలంగాణలో ముస్లిం ల సమస్యలపై దృష్టి పెడితే బాగుంటుందని సల్మాన్ హుస్సేన్ హితావు పలికారు.

## వంగవీటి మోహన్ రంగా 78వ జయంతి వేడుకలు

**తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ**
**పేదలకు పండ్లు దుప్పట్లు అందజేత**





**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** .ఘనంగా జరిగిన వంగవీటి జన్మదిన వేడుకలు. పేదల పెన్నిధి మోహన రంగాకి నివాళులు అర్పించిన నాయకులు అభిమానులు పేద ప్రజల గుండె చప్పుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన రంగా 78వ జయంతిని పురస్కరించుకుని రావులపాలెంలో శుక్రవారం నాడు ప్రజా సేవకులు.శ్రీ కష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులు.సీనియర్ రాజకీయ నాయకులు.
నందం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో కాపు ఉద్యమ నేత. తెలుగురైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి. అనపర్తి నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ఆకుల రామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని రావులపాలెంలోని అమలాపురం వెళ్లే రోడ్డులో ఉన్న వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అభిమానులు నాయకులు నివాళులు అర్పించి జోహార్లు తెలిపారు అనంతరం ఆకుల. నందం.చేతులు మీదుగా నిరు పేదలకు వృద్ధులకు దుప్పట్లు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వంగవీటి మన మధ్య భౌతికంగా లేకపోయిన నిత్యం ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా బ్రతికే ఉన్నారన్నారు పేదల ఇళ్ల పట్టాల కోసం అలుపెరుగనిపోరాటం చేసి అమరణ దీక్షకు పూనుకుని సమాజం కోసం పోరాడని ప్రజా నేత మోహన రంగా అని ఆకుల అన్నారు జనం కోసమే నేను ఉన్నానంటూ ముందుకొచ్చిన ఆయన సంకల్పాన్ని ప్రజా ఆదరణ ఎదుగుదల చూసి ఓర్వలేని కొందరు ఆయన్ని పొట్టనపెట్టుకున్నారన్నారు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం సాగించిన మహనీయుడు వంగవీటి చరిత్రలో నిలిచిపోయారన్నారు సమాజంలో పేద ప్రజల కోసం నిలబడ్డ ఆయన చరిత్ర గురించి నేటి యువత తెలుసుకుని ప్రజా సేవలో మంచి మార్గంలో ముందుకు సాగుతు రంగాను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన నందం సత్యనారాయణను సంఘం పెద్దల్ని యువతను రామకృష్ణ అభినందించారు ఈ కార్యక్రమంలో సాధనాల శ్రీనివాస్ (నెంబర్ వన్ శ్రీను). నందం సూర్యనారాయణ ( సూరిబాబు). సిద్దిరెడ్డి శ్రీనివాస్. విళ్ళ రాము. పసుపులేటి రాధాకృష్ణ. కోట చంద్రశేఖర్. అంబటి కిషోర్. గీదా వెంకటేష్. ఆకుల స్వామినాయిడు.గంధం వెంకటేష్. గుర్రాల మోహన్ పలువురు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ తీరు ఇప్పటికైనా మారాలి



**దిల్లీ:** భారత్లో మైనార్టీలు అనుభవిస్తున్న వసతులు ప్రపంచంలో ఏ దేశ ప్రజలూ అనుభవించట్లేదని కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోందని విమర్శించారు. దీనివల్ల వారికి నష్టం చేకూరుతోందని.. కాంగ్రెస్కు మాత్రమే లబ్ధి కలుగుతోందని అన్నారు. శుక్రవారం ఆయన హజ్ యాత్రపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. మైనార్టీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని మండిపడ్డారు. దీనికి స్వస్తి పలకాల్సిన అవసరముందని, ఇప్పటికైనా కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. మరోవైపు బిహార్ ఎన్నికలపైనా రిజిజు స్పందించారు. ఏఐఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఇటీవల ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎంఐఎంను మహాఘట్‌బం ధన్లో చేర్చుకోవాలని ఆ లేఖ సారాంశం. దీనిపై రిజిజు మాట్లాడుతూ.. " మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం. అలాంటి పార్టీలు మతపరమైనవి. భారత్లో అన్ని మతాల ప్రజలు సురక్షితంగా, సమాన హక్కులతో జీవిస్తున్నారు. ఆ కూటమిలో ఏఐఎంఐఎం చేరినా పెద్దగా ప్రభావం ఉండబోదు. కానీ, మతాల ఆధారంగా రాజకీయాలు చేయడం సరికాదు" అని అన్నారు.

## కేరళలో మళ్లీ నిపా వైరస్ కలకలం.. మూడు జిల్లాల్లో అలెర్ట్




**తిరువనంతపురం:** కేరళలో మళ్లీ నిపా వైరస్ కలకలం రేపుతున్నది. ఇద్దరు వ్యక్తుల్లో నిపా వైరస్ లక్షణాలు గుర్తించారు. దీంతో ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మూడు జిల్లాల్లో అలెర్ట్ ప్రకటించారు. కోజికోడ్, మలప్పురంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించగా రెండు అనుమానిత నిపా కేసులు వెలుగులోకి వచ్చాయి. మలప్పురం, పాలక్కాడ్ జిల్లాలకు చెందిన వ్యక్తుల నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. కాగా, కేరళలో మరోసారి నిపా వైరస్ వ్యాప్తిపై ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో ఆరోగ్యపరంగా హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. కాంటాక్ట్ ట్రేసింగ్, రోగ లక్షణాల గుర్తింపుతోపాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ప్రాంతంలో 26 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఏవైనా అసహజ మరణాలు సంభవించాయా అన్నది తనిఖీ చేయాలని అధికారులను కోరినట్లు వివరించారు.

## బీహార్ ఘట్ బంధన్తో మజ్లీస్ బంధం

**పాట్నా :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రాకుండా నిరోధించడమే లక్ష్యంగా తమ పార్టీ బీహార్లోని ప్రతిపక్ష మహాఘటబంధన్ నాయకులను సంప్రదించిందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం తెలిపారు. తమ రాష్ట్ర పార్టీ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘట్బంధన్ నాయకులను సంప్రదించారని, బీజేపీ, దాని మిత్రదేశాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఆసక్తిని వ్యక్తం చేశారని ఒవైసీ అన్నారు. "మా రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్, మహాఘట్బంధన్లోని కొంతమంది నాయకులతో మాట్లాడారు, బీహార్లో బిజెపి లేదా ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.ఇప్పుడు బీహార్లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది" అని ఒవైసీ తెలిపారు. బీహార్లోని సీమాంచల్ ప్రాంతంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న ఎంఐఎం 2022లో దాని ఐదుగురు ఎమ్మెల్యేలలో నలుగురులో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తమ పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుందని ఒవైసీ అన్నారు. "వారు (మహాఘట్బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే, తాము ప్రతిచోటా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం.." అని ఆయన అన్నారు. అంతకుముందు బీహార్లో ఓటర్ల జాబితాల "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు."ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య అని, ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది" అని ఆయన ఎక్స్లో పేర్కొన్నారు. "ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. ఉత్తమ అంచనాలు కూడా జననాలలో మూడింట ఒక వంతు మాత్రమే నమోదు అయ్యాయని చెబుతున్నాయి. చాలా ప్రభుత్వ పత్రాలు లోపాలతో నిండి ఉన్నాయి" అని ఆయన ఎక్స్లో తెలిపారు. అలాంటి ప్రక్రియ నిర్వహించడం వల్ల పేదలు ఓటర్ల జాబితా నుండి తొలగించబడతారని, ఇది వారి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని కూడా ఆయన వాదించారు.

## గొల్లగూడెం ఆదిత్య పాఠశాలలోని వన మహోత్సవ కార్యక్రమాలు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం గొల్లగూడెం ఆదిత్య పాఠశాలలోని వన మహోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులచే వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . అందులో భాగంగా చిత్రలేఖనం , వ్యాసరచన మరియు నినాదాల పోటీలు నిర్వహించారు . విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వన మహోత్సవం ర్యాలీని నిర్వహిస్తూ వృక్షో రక్షితి రక్షితః అనే నినాదాలతో విద్యార్థులు ప్లకార్డుతో ర్యాలీ నిర్వహించారు. గడియార స్తంభం వరకు జరిగిన ఈ ర్యాలీలో ఒక పోలీసు అధికారికి మొక్కను బహుమతిగా అందజేశారు.వనమహోత్సవంలో భాగంగా పాల్గొన్న విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి , పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంపై చర్చించిన టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్లసతీష్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం నియోజకవర్గం పేరూరు గ్రామంలో బూత్ కన్వీనర్ల సమావేశంలో పాల్గొని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురించి చర్చించిన టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు. డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి , టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ , మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు ప్రధాన కార్యదర్శి వీరేష్ కుమార్ పేరూరు గ్రామ టిడిపి అధ్యక్షులు మంథా ఫణికుమార్ తో కలిసి గ్రామంలో పర్యటించడమైనది.

## కోలాహలంగా పినపళ్లలో పచ్చదనం పరిశుభ్రత మొక్కలు నాటిన సర్పంచు, అధికారులు



**ఆలమూరు( విశ్వం వాయిస్ న్యూస్) :-** మండలం పరిధిలో పినపళ్ళలో గ్రామ సర్పంచి సంగీత సుభాష్ ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ఇందులో భాగంగా ప్రముఖ ఎన్జీవో మిస్టర్ సూరజ్, అబ్దుల్ కలాం మైనారిటీ ఎడ్యుకేషన్ సొసైటీ, ఓఎన్జీసి సంస్థలు సమకూర్చిన జీవవైవిధ్యానికి ఆలంబనగా నిలిచే మామిడి, నేరేడు, వేప, ఉసిరి, మారేడు, కొబ్బరి వంటి వివిధ రకాలకు చెందిన వందలాది మొక్కలను నాటారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా 150 లీటర్ల కెపాసిటీ గల 10 పెద్ద సైజ్ డస్ట్ బిన్లను గ్రామంలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుభాష్ మొక్కలు, డస్ట్ బిన్లు సమకూర్చిన అబ్దుల్ కలామ్ సొసైటీ, ఓఎన్జిసి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్థులు ఈ డస్ట్ బిన్లు ఉపయోగించడం ద్వారా గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఓఎన్జిసి అధికారులు కె. శ్రీకృష్ణ, శివ కుమార్, ఎంపీడీవో రాజు, ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లచ్చిబాబు, ఉపసర్పంచ్ యనమదల రాణి శ్రీనివాస్, పినపళ్ల జనసేన పార్టీ గ్రామాధ్యక్షులు నామాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధి వంగవీటి. రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆలమూరు విశ్వం వాయిస్ న్యూస్ :** వంగవీటి మోహనరంగా కేవలం ఒక సామాజికవర్గానికి చెందిన నేత మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల వెన్నంటి ఉండి వారికి అండగా నిలిచారని మహానేతని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాసు పేర్కొన్నారు. ఆలమూరు మండలం మడికిలో యువ నేత కొత్తపల్లి నగేష్ నాయుడు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన వంగవీటి మోహన్ రంగ విగ్రహాన్ని వారు ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగా ఒక వ్యక్తి కాదని ఒక శక్తి అని పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు రంగా అభిమానులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com